# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

8 పేజీలు

ఆదివారం 22, సెప్టెంబరు 2024


# అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే ప్రజావేదిక లక్ష్యం : జిల్లా కలెక్టర్ డా .ఎస్ వెంకటేశ్వర్**

**ఆటోనగర్ సమస్యలు దశల వారీగా పరిష్కరిస్తాం**

**రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో .. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



తిరుపతి, సెప్టెంబర్ 21 : అభివృద్ధి , సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం.. ఇది మంచి ప్రభుత్వం అని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

శనివారం సాయంత్రం ఆటోనగర్ నందు ఇది మంచి ప్రభుత్వం అని బహుతర కార్యక్రమం ప్రజావేదికను తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, మున్సిపల్ కమిషనర్ మౌర్య మరియు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధితో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అభివృద్ధి, సంక్షేమం ఒకే పద్ధతిలో ముందుకు తీసుకెళ్ళాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లోని అభివృద్ధిపై మరింత దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. ప్రజల వద్దకే ప్రజా ప్రతినిధులు, అధికారలు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే ప్రజావేదిక లక్ష్యమని తెలిపారు. వందరోజుల్లో ప్రభుత్వం ఏమి చేసింది వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు వివరించి వారి సమస్యలను కనుక్కొని పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు తొలిసంతకంగా ముఖ్యమంత్రి మెగా డిఎస్సీపై చేశారని ఆయన తెలిపారు. పెన్షన్ నాలుగు కేటగిరుల్లో అత్యధిక మొత్తం ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన చెప్పారు. టూరిజం అభివృద్ధికి జిల్లాలో ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. శెట్టిపల్లి భూ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పారని అలాగే 2019 లోనే

5లో

## రాష్ట్ర జలవనరుల శాఖ 23 న మంత్రి కుప్పం రాక: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



కుప్పం సెప్టెంబర్ 21 మనం న్యూస్: రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లాలో ఒక రోజు పర్యటనలో భాగంగా ఈనెల 23న కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జలవనరుల శాఖ మంత్రి ఈ నెల 23న సోమవారం ఉదయం 11 గంటలకు కుప్పం లోని కుప్పం బ్రాంచ్ కెనాల్ టేక్ ఆఫ్ పాయింట్, కె 1 పంపింగ్ హౌస్ లను తనిఖీ అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహం చేరుకొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం 4.50 గంటలకు కుప్పం రైల్వే స్టేషన్ చేరుకుకొని ట్రైన్ లో విజయవాడ బయలుదేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## సీఎం చంద్రబాబుతో కలిసి ప్రజాదర్బార్ లో పాల్గొన్న అబ్దుల్ అజీజ్

నెల్లూరు, మనం న్యూస్ (కార్పోరేషన్): మంగళగిరి లోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీ లతో కలిసి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ శనివారం ప్రజాదర్బార్ గ్రీవెన్స్ లో పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన

# జగన్మోహన్ రెడ్డి, టీటీడీ చైర్మన్ లు, ఈవో లను అరెస్టు చెయ్యాలి..



**శ్రీవారి లడ్డు, వడ ప్రసాదాలతో వచ్చి ఎస్పీకి ఫిర్యాదు చేసిన కిరణ్ రాయల్..**

శ్రీవారి లడ్డును అపవిత్రం చేసిన గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, టీటీడీ పాలక మండలి చైర్మన్ లు, ఈవో మరియు సభ్యులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డు లో జంతువుల కళేబరాల నుంచి తీసిన కొవ్వుతో తయారుచేసిన నాసిరకమైన నెయ్యిని వాడి శ్రీవారి ప్రసాదమైన పవిత్రలడ్డును అపవిత్రం చేసిన గత టీటీడీ పాలకమండలి పై, పాలక మండలి సభ్యులపై, ఉన్నతాధికారులపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, తప్పు చేసిన ప్రతి ఒక్కరికి శిక్ష పడేలా చేయాలని, శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రక్షోభకు గురి చేసిన ప్రతి ఒక్కరిని శిక్షించాలని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ను శనివారం కలిసి వినతిపత్రం అందజేసిన తిరుపతి జనసేన పార్టీ ఇన్చార్జి కిరణ్ రాయల్. అనంతరం మీడియాతో కిరణ్ మాట్లాడుతూ.. తిరుమల పవిత్రతను, ప్రసాదాన్ని అపవిత్రం చేసిన మాజీ సీఎం జగన్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలాన్నారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి దేవదేవుడి ప్రసాదాన్ని కల్తీ చేసి కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసారన్నారు. తిరుమల ఆలయాన్ని, శ్రీవారి లడ్డు పోటు ను సంప్రోక్షణ చేయాలని, కల్తీ నెయ్యి కొనుగోళ్లలో మాజీ ఈవో ధర్మారెడ్డి కీలకంగా వ్యవహరించారని ఆరోపణలు చేశారు. నెయ్యి కొనుగోళ్ళ లో అక్రమాలకు పాల్పడిన మాజీ చైర్మన్ లను, టీటీడీ ఉన్నతాధికారులను తక్షణమే అరెస్టు చేయాలని కిరణ్ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో.. హేమ కుమార్, సుమన్ బాబు, కిషోర్, సాయి దేవ్, మనోజ్, ఆది, షరీఫ్, భాను, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.


## నెల్లూరు ఎంపీ వేమిరెడ్డిని కలిసిన ముక్కాల ద్వారకనాథ్



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లను శనివారం మాజీ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ మర్యాద పూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ లో చేరిన ముక్కాల ద్వారకనాథ్ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లను కలిసి పుష్ప గుచ్చాల అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

పాఠశాల పని వేళల్లో పుస్తకాలు నై ..!

# గునపాలు పట్టడమే సై..!

**ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల వ్యవహార శైలిపై విమర్శలు.**

**పరిశీలిస్తాం.. చర్యలు తీసుకుంటాం**

**మండల విద్యాశాఖ అధికారిణి శైలజ**

ఓజిలి, సెప్టెంబర్ 21, మనంన్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో పాఠాలు బోధన సమయంలో పుస్తకాలు పట్టకుండా గునపాలు పట్టి గోతులు తీయిస్తున్న వైనం తిరుపతి జిల్లా ఓజిలి మండలం పున్నేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం చోటు చేసుకుంది. పున్నేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఓ ఉపాధ్యాయులు పాఠశాల పని వేళల్లో విద్యార్థులను వెంట బెట్టుకుని గునపాలు చేతికిచ్చి గోతులు తీయించే ప్రక్రియకు పూనుకున్నట్లు తెలిసింది. పాఠశాల బయట ప్రాంతంలో విద్యార్థుల చేత గోతులు తీయించి తాటి పండ్లు వేయించే పనిలో ఉన్నట్లు తెలిసింది. ఈ ఉపాధ్యాయులు ఇదే తరహాలో పాఠాలు బోధనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులచే గునపాలుతో గోతులు తీయంచడం కత్తులతో చెట్లను నరికించడం వంటివి చేయిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియ ప్రతిరోజు ఒక్కో రోజు ఒక్కో తరగతికి చెందిన విద్యార్థులచే ఇలాంటి పనులు చేయిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. విద్యార్థులు పనిచేసే సమయంలో ఎవరైనా గ్రామస్తులు ప్రశ్నిస్తే పాఠశాలకు పనిచేస్తే తప్పేంటి అని ఉపాధ్యాయులు అంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి పనులు వల్ల గునపం విద్యార్థుల కాళ్ళపై పడితే పరిస్థితి ఎలా ఉంటుందో అని గ్రామస్తులు అంటున్నారు. విద్యార్థులకు రక్షణలేని విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికి పున్నేపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపట్ల విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

**పరిశీలిస్తాం.. చర్యలు తీసుకుంటాం. మండల విద్యాశాఖ అధికారిణి శైలజ.**

ఓజిలి మండలం పున్నేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులచే గునపం పట్టించి గోతులు తీయిస్తున్న విషయమై పరిశీలన చేపట్టి చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారిణి శైలజ అన్నారు. పాఠశాల పనివేళల్లో విద్యార్థులచే పని చేయించడంపై విచారణ చేపడతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులచే ఉపాధ్యాయులు పని చేయించుకూడదన్నారు. అలా ఎవరైనా విద్యార్థులచే పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

**కమిషనర్ సూర్యతేజ**




నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): విజయవాడ వరద ముంపు విపత్తు సహాయక చర్యల్లో పాల్గొని, దాదాపు పది రోజులకు పైగా పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టిన నెల్లూరు నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం కార్మికుల సేవలు అత్యంత ప్రశంసనీయమని కమిషనర్ సూర్యతేజ కొనియాడారు. విజయవాడ విపత్తు విధుల్లో పాల్గొన్న 325 మంది కార్మికుల సేవల గౌరవార్థం కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నూతన వస్త్రాలు, కుట్టుకూలి మొత్తం ప్రోత్సాహకాన్ని కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడలోని 61 వ డివిజను ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక అధికారిగా తనకు బాధ్యతలు ఇచ్చారని, విధులను పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు నెల్లూరు నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం కార్మికులు ఎంతగానో సహకరించారని తెలిపారు. విపత్తు నిర్వహణలో అత్యంత కఠినమైన వాతావరణాన్ని తట్టుకుని, ప్రతీకూల పరిస్థితుల్లో అహర్నిశలు శ్రమించిన కార్మికులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు. విపత్తు నిర్వహణ విధుల్లో కార్మికులందరినీ పర్యవేక్షిస్తూ పరిస్థితులు పూర్వస్థితికి వచ్చేంత వరకు యుద్ధ ప్రాతిపదికన కృషి చేసిన సిబ్బంది సేవలు అత్యంత గర్వనీయమని కమిషనర్ ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.


## ది చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, చిత్తూరు

(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)

(Fully Computerised CBS Bank)

RBI లైసెన్సు నెం. RPCD. (H).CO.OP./ 18/05.08.03/2011-12, Dt. 28-11-2012

**చిత్తూరు జిల్లా మహిళా సంఘాలకు డి.సి.సి. బ్యాంకు నీరాజనం**

పొదుపు మహిళ సాధికారతే మన డి.సి.సి. బ్యాంకు ధ్యేయం

డి.సి.సి. బ్యాంకు 39 బ్రాంచీల ద్వారా స్వయం సహాయక గ్రూపులకు సీనియారిటీ ప్రాతిపదికన అర్హత మేరకు రూ. 2.00 లక్షల నుండి రూ. 20.00 లక్షల వరకు విరివిగా ఋణములు మంజూరు చేయబడును.

**డి.సి.సి. బ్యాంకు 39 బ్రాంచీల ద్వారా పొందే ఋణముల వల్ల స్వయం సహాయక గ్రూపులకు కలుగు ప్రయోజనాలు**

* ఋణములపై అత్యంత తక్కువ వడ్డీ 9% (కేవలం 75 పైసలు మాత్రమే)
* ఎటువంటి ప్రాసెసింగ్ ఛార్జెస్ లేవు
* ఎటువంటి డాక్యుమెంటేషన్ ఛార్జెస్ లేవు
* ఎటువంటి ఇన్స్పెక్షన్ ఛార్జెస్ లేవు
* ఋణము మంజూరు సమయంలో ఋణ మొత్తం నుండి ఎటువంటి బలవంతపు డిపాజిట్ సేకరణ జరగదు.
* ఎటువంటి ఇన్సూరెన్స్ పథకముల కొరకు ఒత్తిడి చేయడం జరగదు.
* కేవలం రూ. 250/-లతో పొదుపు ఖాతా ప్రారంభము చేయబడును.
* ఇతర బ్యాంకులలో ఋణం పొంది ఋణ ఖాతాను ముగించి తదుపరి డోస్ ఋణం కొరకు వెయిటింగ్‌లో వుండి డి.సి.సి. బ్యాంకునకు మైగ్రేట్ అయ్యే గ్రూపులకు సీనియారిటీని పరిగణలోకి తీసుకొని అర్హత మేరకు ఋణ సౌకర్యం.
* పొదుపు గ్రూపులకు తెలియకుండా వారి ఖాతాల నుండి ఎటువంటి అదనపు ఛార్జెస్ వసూలు చేయబడవు.
* రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చు వడ్డీ రాయితీ మరియు ఇతర మొత్తములు ఖాతాలోకి నేరుగా జమచేయబడును.
* పొదుపు మహిళల్లారా! రండి మన బ్యాంకులో పొదుపు / ఋణ ఖాతా ప్రారంభించండి. మన డి.సి.సి. బ్యాంకు అందించే అద్భుతమైన ప్రయోజనాలు పొందండి. ఎటువంటి అదనపు ఛార్జెస్ లేకుండా సేవలందించే సహకార బ్యాంకును ఆదరించి మిమ్మల్ని మీ యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోండి.

పూర్తి వివరములకు సంబంధిత బ్రాంచి మేనేజరును సంప్రదించండి.

## మనోబంధు ఫౌండేషన్ అంబులెన్స్ సేవలకు

# జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ..




తిరుపతి: మతిస్థిమితం లేని వారిని మానసిక వైద్యశాలకు తరలించి బాగు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. మతిస్థిమితం లేకుండా రోడ్లపై ఎవరైనా కనిపిస్తే మనోబంధు ఫౌండేషన్ నెంబర్ 9246563738 వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు పిలుపు.రెండు తెలుగు రాష్ట్రాలలో సేవలు అందించి వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన ఫౌండేషన్ వారిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., రోడ్లపై ఎవ్వరైనా మతిస్థిమితం లేకుండా సంచరిస్తున్న వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంబులెన్సు సేవలను శనివారం నాడు తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఈ అంబులెన్స్ సేవల నిర్వాహకుడైన రామకృష్ణమ రాజు ను అభినందిస్తూ వారి కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి ప్రతీ ఒక్కరు సహరించి తమవంతుగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనో బంధు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకలు రామకృష్ణమ రాజు మాట్లాడుతూ మానసిక స్థితి లేని వారు ఎక్కడ కనిపించినా తమకు 9246563738, 9866887299 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలలో 250 మంది మానసిక రోగులైన వారిని ఆరోగ్య వంతులుగా మార్చి, వారి కుటుంబాల చెంతకు చేర్చామని వెల్లడించారు. కడపలో ఉన్న మానసిక వైద్యశాల నందు తాము ఈ మానసిక అనాథలను చేర్పించి వారిని తిరిగి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది.. వారి కుటుంబ సభ్యులకు వద్ద కు చేర్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నా మన్నారు. అనంతపురం, కడప, తిరుపతి తదితర జిల్లాలలో పర్యటించి రోగులను మానసిక చికిత్సాలయంలో చేర్చడం జరుగుతుందని చెప్పారు. తమకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఇరు తెలుగు రాష్ట్రాలలో ఏ ఒక్క మానసిక అనాధ కనిపించకూడదనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ వెంకట్రావు పరిపాలన, శ్రీ రవి మనోహరాచారి శాంతిభద్రతలు, ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి, సిఐలు, మనోబంధు ఫౌండేషన్ సభ్యులు ఆర్పిఐ అంజయ్య, జర్నలిస్ట్ అరవ జయపాల్, కవి రచయిత గోవిందు, న్యాయవాది సుబ్రహ్మణ్యం, ప్రజా నాయకుడు డిఎంసి భాస్కర్, దామినేటి కేశవులు, నాగేంద్ర లు పాల్గొన్నారు.

# స్విమ్స్ నందు జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాలు విజయవంతం




తిరుపతి,సెప్టెంబర్ 21,మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్), ఫార్మకాలజి విభాగం ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీ 1 నందు జాతీయ ఫార్మాకోవిజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ రామ్ తెలియచేశారు. ఫార్మాకాలజీ విభాగాధి పతి మరియు కోఆర్డినేటర్ అడవర్స్ డ్రగ్ రియాక్షన్ మాని టరింగ్ సెంటర్ - స్విమ్స్ డాక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ ఆదేశానుసారం జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలను ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేది నుంచి 23వ తేది వరకు జరుపుకుంటారని, అందులో భాగంగా ఈ రోజు స్విమ్స్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిసు న్నామని తెలియజేశారు. రోగి భద్రతను నిర్ధారించడంలో మరియు ఔషదాల బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్స హించడంలో ఫార్మకోవిజిలెన్స్ కీలక పాత్రను, ప్రజారోగ్యాన్ని పరిరక్షించడంలో పార్మకోవిజిలెన్స్ యొక్క ముఖ్యమైన పాత్ర గురించి వివరించారు. అలాగే ఎ.డి.ఆర్. రిపోర్టింగ్ లో చురుకుగా పాల్గొనాలని మరియు గ్లోబల్ డ్రగ్ సేఫ్టి స్టాండర్ట్స్ గురించి ఎప్పటికపుడు సమాచారం ఇవ్వాలని, అలాగే వైద్య విద్యార్థిలకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. పార్మాకాలజి అసోసియేట్ ప్రొఫెసర్ డిప్యూటి కో-ఆర్డినేటర్ డాక్టర్ సి. పల్లవి మాట్లాడుతూ సమాజం యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి ఔషదాల యొక్క ప్రతికూల ప్రభావాలు మరియు దాని రిపోర్టింగ్ విదానాల గురించి అవగాహన అవసరం. అడ్వర్స్ డ్రగ్ రియాక్షన్ రిపోర్టింగ్ అనేది స్వచ్ఛంద రిపోర్టింగ్ సిస్టమ్ మరియు అండర్ రిపోర్టింగ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా వున్న ఫార్మాకోవిజిలెన్స్ సమగ్రమైన భద్రత డేటా బేస్ను రోగుల ఆరోగ్యాన్ని ఔషదాల యొక్క అరుదైన ప్రతికూల సంఘటనను గుర్తించడానికి ఉపయోగపడుతుందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

అనంతరం ఫార్మకాలజీ విద్యార్థులకు క్విజ్ మరియు స్కిట్, పోస్టర్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫార్మా కోవిజిలన్స్ అసోసియేట్ వైద్యులు డాక్టర్ పూజిత, మరియు ఫార్మాకాలజి వైద్యులు,విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ కార్యక్రమంలో అర్జీలు తీసుకొని వాటిని

# పరిష్కరిస్తున్న తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్



తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ఆటోనగర్, రేణిగుంట రోడ్డు, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యాలయము నందు ఏడవ విడత "ప్రజాదర్బార్" కార్యక్రమం శనివారం మాజీ తుడా చైర్మన్,తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ మీడియా మిత్రుల సమావేశంలో మాట్లాడుతూతిరుపతి కోఆపరేటిటౌన్ బ్యాంక్ నిధులను కూడా గత వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజలసొమ్ముకు జవాబుదారీ తనంగా వ్యవరించడంలేదని శనివారం జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో బ్యాంక్ షేర్ హోలర్లు, ఖాతాదారులు ఫిర్యాదులు చేయడం జరిగిందని మీడియాకు వివరించారు. దీనిపైస్పందిస్తూ బ్యాంకు అధికారులతో మాట్లాడి తక్షణమే ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ఫిర్యాదులకు తక్షణమే స్పందించి వారి అనుమా నాలను నివృత్తిచేయాలని కోరుతూ అలాజరగని యెడల బ్యాంక్ అధికారులతో కలపి యాజమాన్యంపై తగినచర్యలు తీసుకొనే విధంగా ప్రభుత్వానికి తెలియజేస్తామని, రిజర్వుబ్యాంకు రూల్స్ ప్రకారంవిధులను నిర్వహించాలనికూడా బ్యాక్ అధికారులను కోరారు. వార్షిక నివేదిక సమావేశాలను సకాలంలో నిర్వహించక పాలకమండలి వారి ఇష్టారాజ్యంగా తేదీలను వాయిదాలువేస్తుంటే బ్యాంక్ నిర్వహణలో ఏవో లోపాలు న్నాయని అనుమానం వ్యక్తపరుస్తూ డిపాజిట్ నిధులు వగైరాల విషయంకూడా వార్షిక లెక్కలను బయటపెట్టాలని మీడియా ద్వారా పాలకమండలని కోరారు.

నగరపాలకసంస్థ నిర్వహించే కాంట్రాక్టు పనులను వైసిపి వారికి కట్టబెడుతున్న వైనాన్ని ఫిర్యాదులద్వారా ప్రజాధర్బార్ కు అందుతున్నాయని నగరపాలక అధికారులుకు గతంలో పనిచేసిన అవినీతి అక్రమాల జాఢ్యంఇంకా వదిలినట్టులేదని, ఇలాగేకొనసాగితే తగినమూల్యం చెల్లించాల్సివుంటుందని హెచ్చరిస్తూ ఇకనై ప్రజాస్వామ్యబద్ధంగా నిష్పహక్షపాతంగా వ్యవహరించి అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ కోసంశ్రమిస్తున్న కూటమి ప్రభుత్వపరిపాలనకు సహకరించమని మీడియా ద్వారాకోరారు.

అదేవిధంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో అక్రమంగా అవినీతితో కూడిన పనులపై విచారణలు జరుగుతున్న సమయంలో అధికారులు బిల్లులు చెల్లించుతున్నారని, ప్రజాదర్బారునకు ఫిర్యాదులం దుతున్నా యని తక్షణమే బిల్లులు చెల్లించడం ఆపివేయాలని,లేనిచో మునిసిపల్ శాఖా మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్ళాల్సివస్తుందని అధికారులనుహెచ్చరించారు.

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని వర్షాకాలం ప్రారంభమైనందున దోమలబెడద తీవ్రమైందని నగరపాలక అధికారులు తక్షణమే ప్రజలఆరోగ్యాలవిషయంలో జాప్యంచేయకుండా రోగాల బారినపడకుండా తగినజాగ్రత్తలు తీసుకోవా లని, ప్రజలనుండి ఫిర్యాదులు అందాయని మీడియా మిత్రులకు తెలయజేస్తూ నగర పాలక ఆరోగ్యశాఖ వారికి తెలిపి వెంటనే చర్యలు తీసుకొనేవిధంగా కమీషనర్ గారిని కోరతామని తెలిపారు.

గతంలో అక్రమంగా తొలగించిన రేషన్ కార్డులను పెన్షన్లను కూడా పునరుద్ధరించాలని, ప్రజా దర్బార్ కార్యక్రమంలో తొలగించిన రేషన్ కార్డులను, పెన్షన్లు సైతం వెంటనే పునరుద్ధరించాలని బాధితులు అందరూ కూడా వారి వివరాలను తెలియపరుస్తూ వినతి పత్రాలు సమర్పించినారు. అర్హులైన వారందరికీ కూడా తప్పనిసరిగా కొత్త రేషన్ కార్డులను అలాగే పెన్షన్లను కూడా మంజూరు చేయిస్తామని మీడియాకు తెలిపారు. క్రొత్తగా రేషన్ కార్డులను పెన్షన్ లను మంజూరుచేయాలని ఫిర్యాదులందుతున్నాయని, మీడియాకు తెలిపారు. ఈప్రజాదర్బార్ కార్యక్రమంలో తిరుపతిపార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్లమనోహరాచారి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ చింతా చెంగయ్య, బిసిసెల్ జిల్లా ఉపాధ్యక్షులు రవిశంకర్ యాదవ్ (సుబ్బు) పాల్గొన్నారు.

## వంద రోజుల్లో ప్రగతివైపు దూసుకెళ్తున్న

# రాష్ట్ర ప్రభుత్వం- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.**



పీలేరు సెప్టెంబర్ 21 మన%శీ%న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథిలోని కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శనివారం గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో జరిగిన 100 రోజుల మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో అనేక హామీలను నెరవేర్చినట్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పింఛను ఒకేసారి 1000 కి పెంచి 4000 లను దివ్యాంగులకు 6000 రూపాయలు పెన్షన్ మొదటి తారీఖునే ఇళ్ల వద్దకు వెళ్లి ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. అన్నక్యాంటీన్లు ప్రజల మద్దతుతో మరిన్ని కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడివంద రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారిని ప్రసన్నకుమారి తహసిల్దార్ భీమేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కోటిపల్లి బాబు రెడ్డి పురం రామ్మూర్తి పోలిశెట్టి సురేంద్ర అమర్నాథరెడ్డి మిట్ట శివ సహదేవ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయ పరిధిలో దురాక్రమణలు తొలగింపు

చౌడేపల్లి సెప్టెంబర్ 21 మనం న్యూస్: స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోని దురాక్రమణాలను శనివారం తొలగించారు ఆలయ గాలిగోపురానికి ఇరువైపులా దారి ఏర్పాటు చేయాలన్న ప్రజల వినతి మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి యువనేత మాదిరాజు ప్రదీప్ రాజుల ఆధ్వర్యంలో ఆక్రములను తొలగించారు దీంతో దశాబ్దాలుగా ఉన్న సమస్య తొలిగింది గత కొంతకాలంగా ఆలయ ప్రాంగణంలో దురాక్రమణాలపై స్థానికులు భక్తులు సమావేశాలు ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి ముందడుగు లేకుండా పోయింది భక్తుల వినతి మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి యువనేత ప్రదీప్ రాజులు ఆక్రమిత దారులను పిలిపించి తొలగించాలని ఆదేశించారు దీంతో వారే దగ్గరుండి ఆక్రమణలను తొలగించారు తరాల నాటి సమస్య తీరడంతో స్థానికులు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు







# విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేసిన కోలా ఆనంద్

శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 21,మనం న్యూస్.ప్రధాన మంత్రి మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని 5వ రోజున సేవా కార్యక్రమాల్లో భాగంగాశనివారం విద్యార్థులకు విద్యాసామగ్రిని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పంపిణీ చేశారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదిన వేడుకల్లో భాగంగా ఐదవ రోజున ముచ్చివోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులందరికీ విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, ప్రముఖ న్యాయవాది చలమయ్య, పుల్లయ్య నాయుడు, సుబ్రమణ్యం రాజు, ధర్మయ్య యాదవ్, వేముల తిరుపాల్ నాయుడు, రాఘవలు నాయుడు, బొక్కసం యుగంధర్, వెంకటేష్ రాయల్, అమ్మపాలెం రామ కృష్ణ రెడ్డి, ఎం. శివ, చెంగల్రాయులు, విజయ్ కుమార్, సజ్జ హరీష్, గిరిధర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం.ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసిన కోలా



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 21, మనం న్యూస్.ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. శనివారం పట్టణంలోని గాంధీ వీధి ,ముత్యాలమ్మ గుడి వీధిలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వందరోజుల పాలన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే, గెలిచిన మూడు నెలల కాలంలో నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ 16,437 మంది ఉపాధ్యాయ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని అయన అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తారీకు, జీతాలతో పాటు పెన్షన్లు అందించడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం లాంటి పథకాలు అమల్లో ఒకటి తీసుకురావడం దీపావళికి మరికొన్ని పథకాలతో ప్రజల ముందుకు విచ్చేస్తామని తెలిపారు. అనంతరం ఇంటింటికి స్టికర్లు అంటించారు. కార్యక్రమంలో ఆలయ మాజీ పాలకమండలి సభ్యులు కాసరం రమేష్ సచివాలయ సిబ్బంది కామేశ్వరరావు, ప్రవీణ్ రమేష్, రమేష్, గురు ప్రసాద్, అంకమ్మ, సాజిదా బేగం పాల్గొన్నారు.

# తొండమాన్ పురం ఆలయం లో టీటీడీ లడ్డు విక్రయం




శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 21,మనం న్యూస్.తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన తొండమాన్ పురం లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లో లోభక్తుల సౌకర్యార్థం టీటీడీ వారు లడ్డులువిక్రయం ప్రారంభించారు. టీటీడీ దేవస్థానం వారు పెరిటాసి నెల మొదటి శనివారం సందర్భంగా 450 తిరుమల లడ్డులను భక్తులకు అందుబాటులోఉంచారు.చుట్టుపక్కల గ్రామాల వారుస్వామివారిని దర్శించుకుని లడ్డు ప్రసాదం తీసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.తిరుమలలోమాత్రమే దొరికే లడ్డు తొండ మాన్ పురం లో దొరకడం చాలా ఆనందంగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో కోనేటి సుబ్బరాజు,టెంపుల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ రెడ్డి, సదాశివ తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 21,మనం న్యూస్.కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పాలన సందర్భంగా శ్రీ కాళహస్తి లో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని గాంధీ వీధి, వినాయక స్వామి గుడి వద్ద ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజావేదిక ఏర్పాటు చేసి ప్రజలనిద్దేశించి అయన ప్రస%శీ% గించారు.కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, టీడీపీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, మిన్నల్ రవి ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్,చెంచయ్య నాయుడు, మునిరజ నాయుడు, గాలి చలపతి నాయుడు, దసరాధచారి,తెలుగు యువత నాయకులు వివేక్ గౌడ్, కోరా రాకేష్, మహేష్ రాయల్, ఎంపీ శ్రీనివాసులు,శరవణ, నవీన్, రామలక్ష్మి, సంధ్య, విద్య, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లకట్టమంచిలో గ్రామస్తుల మెరుపు ధర్నా.

బంగారుపాళ్యం,సెప్టెంబర్ 21 ( మనం న్యూస్ ):బంగారుపాళ్యం మండల పరిధిలోని గుండ్లకట్టమంచి గ్రామపంచాయతీలో విద్యుత్ షాక్కు గురై తాత మనవడు మరణించిన విషయం మరువక ముందే శనివారం రాత్రి గ్రామంలోని ప్రతి ఇంటిలో విద్యుత్ షాక్ తగులుతుండడంతో ఆగ్రహించిన గ్రామస్తులు జాతీయ రహదారిపై బైఠాయించారు. బంగారుపాళ్యం పోలీసు వారు ఘటన స్థలానికి చేరుకుని సముదాయించినప్పటికీ గ్రామస్తులు ఒప్పుకోకుండా రోడ్డుపైన బయటయించారు. వేలాది వాహనాలు కిలోమీటర్ల దూరంపాటు నిలిచిపోయాయి. కలెక్టర్ ఘటన స్థలానికి రావాలని గ్రామస్తులు పట్టుబడుతుండడంతో పోలీసులు నిస్సహాయ స్థితిలో ఉన్నారు.

# సాంఘిక ప్రవర్తన పితామహులు గురజాడ



బుచ్చినాయుడు కండ్రిగ ప్రభాతవార్త సెప్టెంబర్ 21: తెలుగు సాహిత్యంలో తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన అభ్యుదయ భావాలకు ఆధ్యుడుగా తెలుగు జాతికి వెలుగునిచ్చిన సాహితీవేత్త, సాంఘిక సంఘసంస్కర్త, గురజాడ వేంకట అప్పారావు అని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు యువశ్రీ మురళి కొనియాడారు.శనివారం గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని స్థానిక కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ గురజాడ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.అనంతరం నివాళిగా గురజాడ రాసిన దేశభక్తి గేయమైన 'దేశమును ప్రేమించుమన్న' 'మంచి యన్నది పెంచుమన్న'ను విద్యార్థులు ఆలపించారు.ఆధునిక భాషకు అడుగుజాడగా, సమాజంలోని మూఢ విశ్వాసాలు, మూఢ నమ్మకాలపై తన రచనా వ్యాసంగం చేశారని నేటి తరానికి గురజాడ రచనలతో స్ఫూర్తినిచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్నాథం,దాసు విద్యార్థులు పాల్గొన్నారు.

Follow : @Manamnews

# శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలలో నాకాబంది నిర్వహించిన పోలీసులు.

**కట్టుదిట్టమైన భద్రతా చర్యలలో భాగంగా బాలాజీ నగర్ లో క్షుణ్ణంగా తనిఖీలు.**

**ప్రతి ఒక్కరి గుర్తింపు కార్డులను పరిశీలించి, సరైన గుర్తింపు కార్డులు లేని 15 మంది వ్యక్తులు బైండోవర్.. 32 వాహనాలు సీజ్.**

**తిరుమలలో నిషేధిత వస్తువులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు.**





తిరుమల,21సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తిరుమల పోలీస్ వారు తీసుకుంటున్న ముందస్తు పటిష్టమైన భద్రతా చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఉదయం తిరుమలలో నాకాబంది నిర్వహించారు.తిరుమల పోలీసులు, టీటీడీ విజిలెన్స్, రెవెన్యూ, ఎక్సైజ్, ఫైర్, ఫారెస్ట్, బీడీ టీం, డాగ్ స్క్వాడ్, సచివాలయ సిబ్బందిని సమన్వయపరచుకుంటూ పోలీసులు నాకాబంది శోధాలు నిర్వహించారు. స్థానిక బాలాజీ నగర్ లో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు చేసి, అక్కడ ఉంటున్న ప్రతి ఒక్కరి గుర్తింపు కార్డులను పరిశీలించారు.అనవసరంగా తిరుమలలో నివాసం ఉంటున్న వ్యక్తులు మరియు సరైన గుర్తింపు కార్డులు లేని 15 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించి, బైండోవర్ చేశారు.సరైన ధ్రువపత్రాలు లేని 32 వాహనాలను సీజ్ చేసి, తిరుమల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తిరుమలలోనిషేధిత వస్తువులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, కట్టడి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల అదనపు ఎస్పి రామకృష్ణ, డిఎస్పీ విజయ శేఖర్ తిరుమల, సిఐలు విజయ్ కుమార్ తిరుమల వన్ టౌన్, తిరుమల టు టౌన్, హరి ప్రసాద్ తిరుమల ట్రాఫిక్, శేషగిరిరావు తిరుమల సిసిఎస్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది!

# జగన్మోహన్ రెడ్డి నిన్న తిరుమల గురించి మాట్లాడిన తీరు

**గొల్ల నరసింహ యాదవ్ గారు**

**తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు మాట్లాడుతూ**




ఏరోజైనా తిరుమల పవిత్ర కాపడేందుకు నువ్వు ఏం చర్యలు తీసుకున్నావు జగన్మోహన్ రెడ్డి? సాక్షాత్తు అమరావతిలో శ్రీవారి ఆలయానికి కేటాయించిన స్థలాన్ని నువ్వు ఎందుకు తగ్గించావు జగన్మోహన్ రెడ్డి? చంద్రబాబు నాయుడు పరిపాలనలో శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ నిర్మాణం కోసం ఎంత కేటాయించాం నువ్వు వచ్చాక దాన్ని తగ్గించాల్సిన అవసరం నీకు ఏమొచ్చింది. నారా చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్ష నేతగా తిరుమల అవినీతి అక్రమాల వ్యవహారాలపై ప్రజల దృష్టికి తీసుకొస్తే జగన్ రెడ్డి నీకు తిరుమల పై శ్రద్ధ భక్తి ఉంటే నీ హయాంలో నువ్వు ఏనాడైనా ఒక్క ఎంక్వయిరీ అయినా వేసావా? తిరుమల శ్రీవాణి ట్రస్ట్ కి సంబంధించి నిధులు జగన్ రెడ్డి హయాంలో గల్లంతా అయ్యాయి ఈ వ్యవహారాలన్నీ బయటకొస్తాయని దానికి సంబంధించిన ఫైల్స్ కాల్చి వేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమలలో అన్యమత ప్రచారానికి సంబంధించి తిరుమల బస్సు టికెట్లపై విచ్చలవిడిగా అన్య ప్రచారం ముద్రలను వేయించారు దీనిపై నువ్వు ఏం చర్యలు తీసుకున్నావ్ జగన్ రెడ్డి?

శ్రీవారి చెక్కింపులుకు వెళ్లేఒక వ్యక్తి ఆపరేషన్ చేసుకుని ఒక్క చిన్న తిత్తి లాగా కుట్టించుకొని దానిలో వజ్రాలు వైడూర్యాలు తరలించుకుపోతుంటే దాంట్లో కొద్ది శాతం మటుకు దేవునికి కట్టించాము అని చెప్పారు మిగతా సొమ్ము ఏమయింది? ఆనాడు ఉన్న టీటీడీ చైర్మన్ కి మరియు జగన్ రెడ్డికి వాటాలు అందాయి ఆ కేసును కూడా నీరు కార్చారు ఇలాంటివారు శ్రీవారి గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉంటుందని తెలిపారు.

జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏనాడైనా తిరుమలలోని శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలు సమర్పించేందుకు సతీసమేతంగా వచ్చారా? జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలోని నేను ప్రెస్ మీట్ పెట్టి మరీ చెప్పాను శ్రీవారి లడ్డు ప్రసాదాల గుమగుమ వాసనలు మాడవీధిలో గుమ్మాలించేవి అవి ఏమయ్యాయని ఆనాడే ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నించాను ఆనాడే అన్నదాన క్యాంటీన్ పరిశీలించి ఆ తర్వాత ప్రెస్ మీట్ పెట్టి చెప్పా నెయ్యిలో కల్తీ ఉన్నదని కానీ ఎందుకు మీరు పరిశీలించలేదు అని ప్రశ్నించారు. ఈరోజు జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో శ్రీవారి నెయ్యి కల్తి అయిందని శ్రీవారి ప్రధానార్చకు లే విలేకరుల సమావేశంలో తెలియజేస్తున్నారు. జగన్ రెడ్డి హయాంలో టీటీడీ కార్యనిర్వాహ అధికారిగా నీ బంధువైన ధర్మారెడ్డిని నియమించుకున్నావు, టీటీడీ చైర్మన్ గా మీ బాబాయి సుబ్బారెడ్డిని నియమించి తిరుమలను ఏ విధంగా లూటీ చేశావు జగన్మోహన్ రెడ్డి కను సన్నల్లోనే తిరుమల లో అన్ని దోపిడీలు జరిగాయి దీనిపైన సమగ్ర ఎంక్వైరీలు నిర్వహిస్తున్నారు కల్తీ నెయ్యికు కారణమైన వాళ్ళని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంకఠినంగా శిక్ష శిక్షిస్తుందన్నారు తిరుపతి కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ మాట్లాడుతూ.... ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే, తిరుమల కు ధర్మారెడ్డిని ముఖ్యమంత్రిగా నియమించి అవినీతి అక్రమాలతో శ్రీవారి నిధులను దోచుకున్నారు అదేవిధంగా ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీవారి లడ్డు ప్రసాదాలు స్వచ్ఛమైన ఆవునేయతో తయారుచేయాలని చెప్పబడినది దానికి తూట్లు పొడిచే విధంగా జగన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో కల్తీ ఆవునెయ్య వాడినట్లు %చీణణదీ% తేల్చినది కల్తీ నెయ్యిలో చేప నూనె, జంతు కొవ్వునూనె, వెజిటేబుల్ ఆయిల్మిక్సయి ఉన్నాయని తేల్చారు దీనికి కారణమైన వాళ్ళని దేవదేవుడైనటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారు ఊరికే వదిలిపెట్టరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సి మునికృష్ణ, కార్యాలయం కార్యదర్శిచేజర్ల మనోహర్ ఆచారి, కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, కట్ట జయరాం యాదవ్, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య,%ఎ%% నాయకులు చిత్తూరు రవిశంకర్ యాదవ్, శంకర్ యాదవ్, ముని, మురళి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధులను దత్తకు తీసుకున్న లోకేశ్వరి రెడ్డీ

**లోకేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అమోఘం**






రేణిగుంట సెప్టెంబర్ 21,2024: అనాథ వృద్ధులకు లోకేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆ సమస్య అధినేత అధినేత లోకేశ్వరి రెడ్డి భరోసానిచ్చే మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం రేణిగుంట మండలంలోని తారకరామ నగర్ నందు లోకేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ అధినేత లోకేశ్వరీ రెడ్డి మరోసారి మానవత్వం ప్రదర్శించి వృద్ధులను దత్తత తీసుకున్నారు. పేద ప్రజలకు సేవ చేయడానికి తన వంతు సాయంగా మానవతా విలువలను కాపాడుకుంటూ గత ఐదేళ్లుగాఎన్నో సేవా కార్యక్రమాలు లోకేశ్వరీ రెడ్డి నిర్వర్తించారు. ఇద్దరు వృద్ధులను దత్తత తీసుకొని వారి ఆలన పాలన తనదేనంటూ వారికి నేనున్నానంటూ భరోసా ఇవ్వడంతో ఆ పేద వృద్ధుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వివరాలకు వెళ్తే తారకరామ నగర్ నందు కోటేశ్వరి, భాష అని వృద్ధ దంపతులు జీవనం సాగిస్తున్నారు. బాషా వయసు రిత్యా, మరో కళ్ళు అందత్వం కావడంతో జీవనం సాగించలేక అవస్థలు పడుతున్న వీరిని చూసి పొరుగువాళ్లు ఏదో పూటకు ఒకసారి వచ్చివారికి తోచిన సహాయం చేసి పెట్టి వెళుండేవారు. ఈ విషయాన్ని గ్రహించిన లోకేశ్వరీ రెడ్డి ఆ వృద్ధ దంపతులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చింది. వృద్ధ దంపతులకు ఆర్థికంగానూ అనేకసార్లు సహాయ సహకారాలు అందించిన లోకేశ్వరి వారి చివరి శ్వాస ఉండేవరకు వరకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి వారికి అండగా ఉండడం పై లోకేశ్వరి మాట్లాడుతూ వృద్ధ దంపతులకు సేవ చేసే అవకాశం దక్కినందుకు పూర్వజన్న సుకృతంగా భావిస్తూన్నా నన్నారు. నాతో పాటు మిగిలిన వారు కూడా నాకు సహాయ సహకారాలు అందిస్తున్న వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఆ వృద్ధ దంపతులు లోకేశ్వరి రెడ్డి మాటలకు కన్నీటి పర్యంతమయ్యారు. లోకేశ్వరి రెడ్డిని జీవితంలో మరువలేమని ఆమె చేసిన సేవలు ఎనలేనివి అంటూ ఆమెకు ఆ దేవుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరో పదిమందికి సేవ చేయడానికి భగవంతుడిని ఆశీర్వాదం ఇవ్వాలంటూ కోరుతున్నారు.


# దేశ ప్రగతికి చిహ్నాలు.. విశ్వవిద్యాలయాలు

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**





ఘనంగా ఎస్వీయూ 70 వసంతాల వేడుక విశ్వవిద్యాలయాలు దేశ ప్రగతికి చిహ్నాలని, మేధావులను సమాజానికి అందించే వేదికలని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం 70వసంతాల వేడుక శనివారం వర్శిటీలోని విద్యార్థి సంక్షేమ, సాంస్కృతిక విభాగాధ్వర్యంలో సెనేట్ హాల్ వేదికగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ తాను ఎస్వీయూ నుంచే ఉన్నత విద్యను అభ్యసించానని, ఈనాడు ఎమ్మెల్సీగా మన వర్శిటీ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్య అతిథిగా రావడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి సహకారంతో వర్శిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇన్చార్జి వీసీ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ దేశానికి ఎంతోమంది రాజకీయ, పారిశ్రామిక, సామాజిక, ఆర్థిక వేత్తలను అందించిన ఘనత ఎస్వీయూకే దక్కుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ వర్శిటీ విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తున్నారని సంతోషం వెలిబుచ్చారు. సీడీసీ డీన్ ఆచార్య చంద్రాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలను నిర్దేశించుకుని లక్ష్యసాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వర్శిటీ విద్యార్థి సంక్షేమ, సాంస్కృతిక విభాగం డైరెక్టర్ ఆచార్య బీవీ మురళీధర్ మాట్లాడుతూ విభాగాధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. విభాగం కో-ఆర్డినేటర్లు డాక్టర్ వివేక్, డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ రచయిత డాక్టర్ వీఆర్ రాసాని రచించిన కపిరి నవలను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు జయంతి




(వెదురు కుప్పం: మనం న్యూస్ న్యూస్ సెప్టెంబర్ 21): వెదురు కుప్పం మండలం కేంద్రంలో స్థానిక డా వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. 'దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా' అంటూ ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డా అన్నపూర్ణా శారద గారి ప్రసంగం ఆద్యంతం విద్యార్థినీయులను ఆకట్టుకునేలా సాగింది. ఈ కార్యక్రమాన్ని తెలుగు శాఖాధ్యక్షులు డా భీమ మోహన్ రావు నిర్వహించారు. అభ్యుదయ కవులు ఆధునిక సాహిత్యంలో ముఖ్యంగా వ్యవహారిక భాషా ఉద్యమాన్ని వారి భుజాలపై నడిపించిన గిడుగు రామ్మూర్తి పంతులు మరియు గురజాడ అప్పారావు గారి సేవలను కొనియాడారు. వీరు రచనలలో ముఖ్యంగా కన్యాశుల్కం సమాజాన్ని పట్టిపీడిస్తున్నటువంటి సాంఘిక దురాచారం. వ్యవస్థలోని ఈ దురాచారాన్ని కూకటి వేళ్ళతో పెకళించాలని నాటకంగా రాశారు. ఇది 1892లో తొలి ప్రదర్శనగా ప్రారంభమై వందల సంవత్సరాలు గడుస్తున్నా వేల ప్రదర్శనలతో ప్రజల్లోకి వెళ్తున్నాయి అనేది వాస్తవం అన్నారు. గురజాడ ఇందులో స్త్రీ పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాడన్నారు. అలాగే పుత్తడి బొమ్మ పూర్ణంలో కూడా సాంఘిక దురాచారానికి సంబంధించిన ఇతివృత్తమే అన్నారు. స్త్రీ ప్రధాన పాత్రగా కనబడతాయన్నారు. కన్యక కథానికలో నిస్సహాయురాలైన అబల రాజు గర్వాన్ని ఎలా అన్చిందో, దిద్దుబాటు కథలో కూడా వేణుగోపాల చెపల బుద్ధిని మార్చిన భార్య స్వభావం అనుసరణీయం అన్నారు. మెటిల్డా కథ కూడా స్త్రీ వ్యక్తిత్వం ఆవిష్కరించినట్లుగా కనపడుతుందన్నారు. ఇలా ప్రతి రచనలోనూ స్త్రీని స్త్రీ వ్యక్తిత్వాన్ని సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేశారన్నారు. స్త్రీలను ఉద్ధరించే ప్రయత్నం, స్త్రీలను తట్టి లేపి అభ్యుదయం వైపు నడిపించే ప్రయత్నం చేశారన్నారు. గురజాడ అప్పారావు గారు స్త్రీ పక్షపాతి అని ఆయన రచనలు చదివి చెప్పొచ్చు అన్నారు. ఎందుకంటే స్త్రీ అభివృద్ధి వైపు పయనించినప్పుడే దేశ అభివృద్ధి అని ఆయన నమ్మారని అన్నారు. ఆయన రచన దేశభక్తి గీతం కూడా మనం చూస్తున్నాం "దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుసులోయ్ " అని అన్నారు. 132 సంవత్సరాలుగా ప్రదర్శించబడుతున్న కన్యాశుల్కం ఇప్పటికీ సమాజాన్ని ఆలోచింపజేస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై దేవదేవుడు



చంద్రగిరి సెప్టెంబర్ 21 మనం న్యూస్ : శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారు ఉభయ దేవేరులతో కలసి శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చి వాహనంపై లక్ష్మీ భూదేవి సమేత శ్రీనివాసులు విహరించారు. ఈ సందర్భంగా స్వామివారిని వేకువజావన సుప్రభాత సేవతో మేల్కొల్పి. అనంతరం శాస్త్రోక్తంగా నిత్య కైంకర్య సేవలు నిర్వహించారు. ఆలయంలో 150 మంది దంపతులు స్వామి వారి నిత్య కళ్యాణం పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహమూర్తులను ఆలయ ముఖమండపంలోకి తీసుకొచ్చి, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం గావించి, అనంతరం బంగారు తిరుచ్చి వాహనంపై అధిష్టించి వివిధ రకాల పరిమళ సువాసనలు గుల్వే పుష్పాలు మరియు బంగారు ఆభరణాలతో అలంకరించి దీప దూప నైవేద్యాలు సమర్పించి, శ్రీనివాస మంగాపురం ఆలయ మాడా వీధుల్లో లక్ష్మి భూదేవి సమేత శ్రీనివాసులు విహరించగా, భక్తులు పెద్ద సంఖ్యలో కర్పూర నిరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలోస్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ పి వరలక్ష్మి , ఏ ఈ ఓ యమ్ గోపీనాథ్, టెంపుల్ సూపరింటెండెంట్ తెనేపల్లి వెంకటస్వామి, ఆలయ అధికారి కిరణ్ కుమార్, ఆర్జితం అధికారి అనం బట్టు ధన శేఖర్,అర్చకులు : కేనమాకుల పల్లి రాజు స్వామీ,రవిచంద్రన్,అధ్యాపక,ఘనాపాటి టిరువెంగడం స్వామీ పరిచారిక , జమెదర్ జలంధర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు 36000 మంజూరు చేయడం హర్షనీయం...



గుడిపాల. సెప్టెంబర్ 21 మనం న్యూస్ అంగన్వాడి కేంద్రంలో మరుగుదొడ్లు అందుబాటులో లేదని అంగన్వాడీ కేంద్రాలకు నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి చిట్టిబాబు అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నిధులు మంజూరు చేయడం హర్షనీయమని బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లా చిట్టిబాబు అన్నారు సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెలలో జరిగిన గ్రామ సభలో భాగంగా అంగన్వాడి కేంద్రాలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని పిల్లలు గ్రామస్తుల అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించగా అనంతరం మండలంలోని 197రామాపురం కొత్తపల్లి సి బండపల్లి పాప సముద్రం అంగన్వాడి కేంద్రాలకు 36 వేల చొప్పున మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు సందర్భంగా జిల్లా కలెక్టర్కు ఆయన ధన్యవాదాలు తెలిపారు

## నేంద్రగుంట-చంద్రగిరి నేషనల్ హైవే రోడ్డులో ప్రమాద స్థలాలను గుర్తించి నివారణకు చర్యలు.....



పాకాల, సెప్టెంబర్ 21,మనం న్యూస్:తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నేంద్రగుంట-చంద్రగిరి నేషనల్ హైవే రోడ్డు మార్గంలో ప్రమాద స్థలాల గుర్తించి నివారణకు పాకాల,చంద్రగిరి సి.ఐలు మద్దయ్య ఆచారి,సుబ్బరామిరెడ్డి,ఆర్.టి.ఓ శ్రీనివాసరావు లు శనివారం చర్యలు చేపట్టారు.ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు,బ్లింకర్స్,స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ సూపర్వైజర్ సురేష్,పోలీస్ సిబ్బంది శీను,చలపతి,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజాపురంలో పర్యటించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి



మండలంలోని కాటిపేరు పంచాయతీ గిరిజాపురంలో మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించారు వైసీపీ నాయకుడు రాజారెడ్డి మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని ఆయన పరామర్శించారు తొలత రాజారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు రాజారెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు చిత్తూరు ఎంపీ ఎన్ రెడ్డప్ప దృశ్యకళలు అకాడమీ మాజీ సభ్యుడు కూరపర్తి మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి నరసింహులు యాదవ్ అంజిబాబు ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ కళ్యాణ్ భరత్ బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ మాజీ సభ్యుడు పవన్ రాయల్ జిల్లా వైకాపా సేవాదళ్ కార్యదర్శి హరీష్ రాయల్ వైకాపా నాయకులు భాస్కర్ కావిలేపల్లి చంద్ర రంగా రాజప్ప శ్రీనివాసులు నాయకులు కార్యకర్తలు పెద్దిరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వంద రోజుల్లో ప్రగతివైపు దూసుకెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వం




చౌడేపల్లి సెప్టెంబర్ 21 మనం న్యూస్: ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో వక్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధిలోని కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని పలువురు వక్తలు అన్నారు శనివారం మండలంలోని చింతమాకులపల్లి ఏ కొత్తకోట చారాల పంచాయతీ కేంద్రాల్లో ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించారు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో అనేక హామీలను నెరవేర్చినట్లు ప్రజలకు అవగాహన కల్పించారు ప్రజల ఆస్తులకు భద్రత కల్పించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పింఛను ఒకేసారి 1000 కి పెంచి 4000 లను మొదటి తారీఖునే ఇళ్ల వద్దకు వెళ్లి ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు ప్రజల మద్దతుతో మరిన్ని కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు ఆయా గ్రామసభల్లో సర్పంచులు తెలుగుదేశం పార్టీ నాయకులు పంజాని పల్లి బాబు నాయుడు విజయ్ ప్రజలు పాల్గొన్నారు

## అక్టోబరు 3న ఖాళీ టిన్‌ల విక్రయానికి సీల్డ్ టెండర్ల ఆహ్వానం

తిరుపతి(టీటీడి),21సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాల్లో నెయ్యి, నూనె, జీడిపప్పు ప్యాకింగ్‌కు వినియోగించిన ఖాళి టిన్‌లు రేటు కాంట్రాక్టు కింద సీల్డ్ టెండర్లను టీటీడీ ఆహ్వానిస్తోంది. టీటీడీ వినియోగించిన ఖాళి టిన్‌లు 2025 మార్చి వరకు సేకరించవచ్చు. తిరుపతిలోని హరేకృష్ణ రోడ్డులో గల మార్కెటింగ్ (వేలం) కార్యాలయంలో సీల్డ్ టెండర్లు అక్టోబరు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు అందజేయవలెను. ఇతర వివరాలకు మార్కెటింగ్ (వేలం) కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో సంప్రదించగలరు.

## కుల జన గణన కోసం మహాధర్నాకు తగిలిరండి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ బీఎస్పీ పిలుపు**

కులజనగణన నిర్వహించాలని డిమాండ్ చేస్తూ.. అక్టోబర్ 10 వ తేదీ విజయవాడ మహా ధర్నాకు తరలిరావాలని... బీసీల సమస్య యావత్ భారత దేశ సమస్య అంటూ ఏపీ బహుజన సమాజ్ పార్టీ తిరుపతి జిల్లా నాయకులు రిటైర్డ్ జడ్జి గుర్రప్ప , సురేంద్ర , ప్రభాకర్ , వెంకటేష్ , వేణుగోపాల్ రాజు , మధు , భాస్కర్ , మహేష్ , సంపత్ , శశి కుమార్ తదితరులు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ.. తమ నేత మాన్యశ్రీ కాన్షీరామ్ వర్ధంతి సందర్భంగా.. బీసీ సంఘాలన్నీ ఐక్యమై .. కుల , విద్యార్థి , ఉద్యోగ , బిసి సంఘాలు.. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## క్రీడల్లో ముందంజలో తపస్య స్కూల్ విద్యార్థులు



రేణిగుంట సెప్టెంబర్21 మనం న్యూస్: రేణిగుంట డాక్టర్ బిషర్స్ తపస్య స్కూల్ విద్యార్థులు ఎస్ జి ఎఫ్ నియోజకవర్గ క్రీడా సమ్మేళనానికి ఎంపికై తమ సత్తా ప్రదర్శించారు. 17 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో 100 మీటర్ల లాంగ్ జంప్ లో లతిక మొదటి స్థానం దక్కించుకుంది. 200 మీటర్ల లాంగ్ జంప్ లో రాధ ప్రథమ స్థానం సొంతం చేసుకుంది. 14 సంవత్సరాల లోపు బాలికల లాంగ్ జంప్ నందు భవిత 100 మీటర్లు, 200 మీటర్ల పోటీల్లో అగ్రగామిగా నిలిచింది. 14 సంవత్సరాలలోపు బాలుర పోటీల్లో 100 మీటర్ల లో మొదటి, 200 మీటర్ల పోటీల్లో రెండవ స్థానాలను సాధించి లాంగ్ జంప్ నందు మొదటి బహుమతి చేజిక్కించుకున్నారు. వీరిని విద్యా సంస్థ సంచాలకులు విక్రమశాలి, విద్యా సంస్థల ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

## ఘనంగా ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో "ఫ్రెషర్స్ డే" వేడుకలు



తిరుపతి : స్థానిక మంగళం రోడ్డులో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఈ విద్యా సంవత్సరం నూతనంగా అడుగుపెట్టిన విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెషర్స్ డే 2024 వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇంజనీరింగ్ నిపుణులు ఆవశ్యకత భవిష్యత్తులో సాంకేతిక పురోగతి, అన్ని రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్న ఇంజనీరింగ్ విద్యనభ్యసించడానికి ఉత్సాహంగా, ఎన్నో ఆశలతో, ఆశయాలతో కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ఎంతో ఘనంగా ఈ ఫ్రెషర్స్ డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా నిపుణత కలిగిన ఇంజనీరింగ్ పట్టభద్రులకు ఉద్యోగ, వ్యాపార అవకాశాలు మెండుగా ఉన్నాయని, అకాడమిక్ తోపాటు స్కిల్ డెవలప్మెంట్ కోసం కూడా విద్యార్థులు అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు. అందుకుగాను కళాశాల యాజమాన్యం పలు శిక్షణ కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి కార్యశాలలు, హ్యాకథాన్ వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎన్ ఐ ఆర్ ఎఫ్ నేషనల్ ర్యాంకింగ్ లో కాలేజ్ 201-300 మధ్యలో ర్యాంకు రావడం చాల గర్వంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందరిని అలరించారు. కళాశాల చైర్మన్ ఏ .గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం, సెక్రటరీ ప్రదీప్ అంబవరం మాట్లాడుతూ రాబోయే కాలంలో కళాశాల మరిన్ని వసతులు, సౌకర్యాలను కల్పిస్తామని అలాగే ప్రాంగణ ఎంపికలు చేపట్టి అత్యధికంగా ఉద్యోగ అవకాశాలను పొందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ వేడుకలు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా స్టూడెంట్స్ అఫైర్స్ కమిటీ డీన్ డాక్టర్ వి.మధురిమ వ్యవహరించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన పంచాయతీ కార్యదర్శి మృతి




శాంతిపురం మండలం సెప్టెంబర్21 మనం న్యూస్ : మండల కేంద్రంలోని బాలాజీ కళ్యాణ మండపం ఎదురుగా కుప్పం-పలమనేరు జాతీయ రహదారిపై 13-09-2024 వ తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో శాంతిపురం మండలం మొరసనపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యంకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు 108 ద్వారా కుప్పం పిఇఎస్ ఆసుపత్రికి తరలించారు.పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి బెంగళూరు మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించారు.ఆయన స్వగ్రామం రామకుప్పం మండల పరిధిలోని ఆవులకుప్పం గ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యంకు అంత్యక్రియలు నిర్వహించారు.దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.శాంతిపురం మండలంలోని సచివాలయ సిబ్బంది,అధికారులు ప్రజాప్రతినిధులు,ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## టీకాలతోనే వ్యాధులు దూరం

బుచ్చినాయుడు కండ్రిగ ప్రభాతవార్త సెప్టెంబర్- 21: గర్భవతులకు చంటి బిడ్డ తల్లులకు వ్యాధి నిరోధక వేసుకోవడం వలన వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని ఆరోగ్య కేంద్ర అధికారి డి . ఎన్ వెంకటేశ్వర్లు వ్యాధినిరోధకటేకాల కార్యక్రమంలో తెలియజేశారు

వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు వెస్ట్ వరత్తూర్ గ్రామంలోని వేణుగోపాలపురం యానాది కాలనీలో గర్భవతులకు చంటి బిడ్డల తల్లులకు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన నిర్వహించడం జరిగినది ప్రతి గర్భవతికి కూడా కాన్పు సమయంలో ధనుర్వాతము జబ్బు రాకుండా రెండు టీటీ టీకాలు వేయించుకోవాలి. బిడ్డ పుట్టిన వెంటనే పోలియో చుక్కల మందు, పసరికలు రాకుండా హెపటైటిస్ బి టీకా, క్షయ రాకుండా బీసీజీ టీకా మరియు విటమిన్ %ఖ% వేయడం జరుగుతుంది. బిడ్డకు 42 రోజులకు పోలియో సోకకుండా పోలియో చుక్కలు, పోలియో సూది మందు, విరేచనాలు కాకుండా రోటా చుక్కలు, పెంటా వ్యాక్సిన్ అనగా 5 రకాలైనటువంటి జబ్బులు కోరింత దగ్గు, కంఠసరిపి, ధనుర్వాతము, పసిరికలు మరియు ఫ్లూ జ్వరాలు రాకుండా నిరోధించవచ్చున్నార. 12 రకాల జబ్బులు రాకుండా పిల్లలకు టీకాలు వేయడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతులుగా ఉంటారు.

## నాటుసారా స్థావరం ధ్వంసం.





కుప్పం సెప్టెంబర్ 21 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి ఆంధ్ర తమిళనాడు ప్రాంతం మోట్ల చేను అటవీ ప్రాంతంలో నాటు సారా స్థావరాన్ని పోలీసులు గుర్తించి ఇరు రాష్ట్రాల పోలీసులతో కలిసి కుప్పం అర్బన్ జి టి నాయుడు దాడులు నిర్వహించారుఈ దాడుల్లో సారా భారీ తయారి కేంద్రాలు ధ్వంసం చేశారు కార్యక్రమంలో రెండు రాష్ట్రాల పోలీసులు పాల్గొన్నారు

# తిరుమల పవిత్రతను పెంపొందించడానికి ఆదికేశవులు కృషి

**చిత్తూరు నగర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన మాజీ ఎంపీ ఆదికేశవులు నాయుడు కుటుంబం సేవలు చిరస్మరణీయమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు.**





(చిత్తూరు,సెప్టెంబర్21,మనం న్యూస్):-శనివారం చిత్తూరులో మాజీ ఎంపీ మాజీ టీటీడీ చైర్మన్ డీకే ఆదికేశవులు నాయుడు, మాజీ ఎమ్మెల్యే డి ఏ సత్యప్రభల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మురకంబట్టు కూడలి, సీటమ్స్ కళాశాల వద్ద ఆదికేశవులు విగ్రహానికి నివాళులు అర్పించారు. గాంధీ విగ్రహ సర్కిల్ వద్ద బలిజ సంఘం ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ తాను కూడా ఆదికేశవులును స్ఫూర్తిగా తీసుకొని రాణించినట్లు చెప్పారు. టిటిడి చైర్మన్ గా తిరుమల పవిత్రతను పెంపొందించడానికి ఆయన కృషి చేశారని కొనియాడారు. తాగునీటి కోసం శ్రీనివాస ట్రస్ట్, సత్యసాయి ట్రస్టు ద్వారా ఆదికేశవులు కుటుంబం ఎంతో కృషి చేసింది అన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా రాజకీయాల్లో తనదైన ప్రత్యేకముద్రను వేసారన్నారు. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో కూడా వ్యాపార, సేవా రంగాల్లో ప్రతిభ చాటారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ హేమలత, బలిజ సంఘం నాయకులు డీకే బద్రీనారాయణ, కాజూరు బాలాజీ, ఓఎం రామదాసు, ఆరణి తులసీరామ్, విశ్వనాథ్, వరద రాజులు, చలపతి, రాధాకృష్ణ, కార్తీక్, లోచన్, నరసింహులు, పెద్ద సంఖ్యలో నేతలు పాల్గొన్నారు

# తిరుపతి రూరల్ మండలం లో మూడు ఇళ్లలో చోరీ

**మొత్తం 448 గ్రాముల బంగారు ఆభరణం లు, 7.5Kg ల వెండి, 11 లక్షలు నగదు చోరీ.**





తిరుపతి మండలం తిరుమల నగర్ 1 స్ట్రీట్లో కాపురం ఉంటున్న నల్లూరి నాగరాజు అనే అతను ఆచి మసాలా డిస్ట్రిబ్యూటర్ గా ఉంటూ తిరుమల నగర్ లో కాపురం ఉంటున్నాడు అతను లగేజ్ మార్చుతు నిన్నటి దినం అర్ధరాత్రి వరకు ఉండి పై పోర్షన్ లో పైన పడుకున్నారు తదుపరి తెల్లవారుజామున మోటార్ వేయడానికని కింది పోర్షన్ రాగ క్రింది పోర్షన్ డోర్ తెరువబడి ఉన్నది చూసి లోపలి కి వెళ్లగా అక్కడ బీరువా పగలగొట్టి బెడ్ రూమ్ లో ఉన్న సుమారు 420 గ్రాముల బంగారు ఆభరణాలు 800 గ్రాముల వెండి వస్తువులు 11 లక్షలు నగదు నగదు కనపడలేదని ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చినాడు కేసు నమోదు చేయడం జరిగింది సదరు నేరస్థలమును తిరుపతి జిల్లా %ూాఎశ్రీ ్రూా% క్రైమ్ నాగ భూషణం గారు మరియు చంద్రగిరి %ఙూ్రా% ప్రసాద్ గారు మరియు తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవింద్ గారు నేర స్థలాన్ని పరిశీలించి డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్స్ ఎక్స్పెర్ పిలిపించి నేరం జరిగిన విధానంను పరిశీలించినారు.

2).అదేవిధంగా టెలిఫోన్ కాలనీలో నివాసం ఉంటూ స్టీలు షాప్ పెట్టుకొని వ్యాపారం చేస్తున్న జి సురేష్ కుటుంబం తో కలిసీ పని నిమిత్తం విజయవాడ వెళ్లగా అతని ఇంట్లో ఎవరు లేనిది చూసి గుర్తుతెలియని దొంగలు ప్రవేశించి వెండి ఆరు కేజీలు ఫిర్యాదు ఇచ్చినారు 3).అదేవిధంగా rtd టీటీడీ ఉద్యోగస్తుడైన వెంకట రమణ కుటుంబం తో బయటకు వెళ్లగా వారు లేనిది చూసి రాత్రి పూట తలుపులు డ్యామేజ్ చేసి 25 గ్రాముల బంగారు ఆభరణములు దొంగిలించాలని ఫిర్యాదు ఇచ్చినారు అని పిర్యాదు ఇచ్చినారు. తిరుపతి జిల్ల SP గారు ఇచ్చిన సూచనలు ఆదేశాలు తో చంద్రగిరి DSP గారి ఆధ్వర్యంలో దొంగతనం లు డిటెక్ట్ చేయుటకు 4 ప్రత్యేక బృందాలు ఏర్పరిచ్చినారు.

# ఆటోనగర్ సమస్యలు దశల వారీగా పరిష్కరిస్తాం





**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే ప్రజావేదిక లక్ష్యం: కలెక్టర్ వెంకటేశ్వర్**

తిరుపతి: ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులైన సందర్భంగా ఇచ్చిన హామీల్లో కీలకమైన వన్నీ నెరవేర్చి మిగిలినవి అమలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆటోనగర్ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్ లు హామీ ఇచ్చారు. రెండోవ రోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఆటోనగర్ లో శనివారం సాయంత్రం జరిగింది. ప్రజావేదిక పేరిట జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజల తమ సమస్యలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తెలుసుకున్నారు. వర్షాకాలం డ్రేనేజీ నీరు ఆటోనగర్ లోకి వచ్చేస్తోందని, వీధి లైట్లు సరిగా పని చేయడం లేదని, మసీదుకు స్థలం కేటాయించాలని, ఇళ్ళ రిజిస్ట్రేషన్ చేయించాలని పలువురు కోరారు. అలాగే దేవి అనే మహిళ తన పాపకు చిన్నప్పటి నుంచి ఆరోగ్యం సరిగా లేదని చెప్పగా కలెక్టర్ వెంకటేశ్వర్ స్పందిస్తూ తనను కలవాలని ఆయన సూచించారు. శెట్టిపల్లి భూ సమస్యను త్వరగా పరిష్కరించాలని చరణ్ కోరారు. వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేసిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. వెయ్యి రూపాయలు పెంచేందుకు గత ప్రభుత్వం ఐదేళ్ళు తీసుకుంటే ఒకేసారి మాట ఇచ్చిన ప్రకారం వెయ్యి పెంచి నాలుగు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకే దక్కుతుందని ఆయన తెలిపారు. ఆటోనగర్ ప్రాంత సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తామని మరో మూడు నెలల్లో మళ్లి ముందుకు వస్తామని ఆయన చెప్పారు. శెట్టిపల్లి భూ సమస్య సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ల దృష్టిలో ఉందని త్వరలోనే పరిష్కరిస్తమని ఆయన తెలిపారు. తిమ్మినాయుడుపాలెం స్మశానవాటిక సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

నగర కార్పొరేషన్ పరిధిలో వంద రోజుల్లో మూడు పథకాలు అమలు అయ్యాయని కమిషనర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు. నగరంలో ఖాళీజాగాల్లో చెత్త వేయకుండా చూడాలని ఆమె కోరారు. నగర పరిశుభ్రంగా ఉండేందుకు ఇళ్ళలోనే తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాల్లో వేసేందుకు సహకరించాలని కోరారు. నగరంలో 36 కిలోమీటర్ల మేర డ్రేనేజీ కాలువల్లో పూడిక తీసినట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్ల ప్రారంభించడంతో రోజుకు నాలుగు వేల మంది క్యాంటీన్లలో భోజనం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆటోనగర్ కు మంచి నీరు సక్రమంగా అందేలా చూస్తామని ఆమె తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం ఒకే పద్ధతిలో ముందుకు తీసుకెళ్ళాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిపై మరింత దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. ప్రజల వద్దకే ప్రజా ప్రతినిధులు, అధికారలు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే ప్రజావేదిక లక్ష్యమని ఆయన తెలిపారు. వందరోజుల్లో ప్రభుత్వం ఏమి చేసింది వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు వివరించి వారి సమస్యలను కనుక్కుని ప్రభుత్వం దృష్టి తీసుకువస్తున్నారని ఆయన చెప్పారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు తొలిసంతకంగా ముఖ్యమంత్రి మెగా డిఎస్సీపై చేశారని ఆయన తెలిపారు. పెన్షన్ నాలుగు కేటగిరుల్లో అత్యధిక మొత్తం ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన చెప్పారు. టూరిజం అభివృద్ధికి జిల్లాలో ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. శెట్టిపల్లి భూ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పారని అలాగే 2019 లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్య పరిష్కరించాలని చర్యలు తీసుకున్నారని ఆయన వివరించారు. ఆరు, ఏడు నెలల్లో శెట్టిపల్లి సమస్య పరిష్కానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. నగర పరిశుభ్రతకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డిఈ విజయకుమార్ రెడ్డి, సిఎంఎం కృష్ణవేణి, టిడిపి నాయకులు నరసింహ యాదవ్, ఎం.కృష్ణ యాదవ్, బిజి కృష్ణ యాదవ్, శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్, వెంకటేష్, పెంచలయ్య, గాలి నందగోపాల్, శెట్టిపల్లి సురేష్, చల్లా, జనసేన నాయకులు రాజా రెడ్డి, బాబ్జి, హేమకుమార్, శెట్టిపల్లి చరణ్, వంశీ, భరత్, పోటుకూరు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్య పరిష్కరించాలని చర్యలు తీసుకున్నారని ఆయన వివరించారు. త్వరితగతిన శెట్టిపల్లి సమస్య పరిష్కానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేవి అనే మహిళ తన పాపకు చిన్నప్పటి నుంచి ఆరోగ్యం సరిగా లేదని చెప్పగా కలెక్టర్ వెంకటేశ్వర్ స్పందిస్తూ పరిష్కరిస్తానని తెలిపారు. నగర పరిశుభ్రతకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించడంతో పాటు స్టిక్కర్స్ ను ఎమ్మెల్యే అంటించారు అని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇది మంచి ప్రభుత్వం అని వంద రోజుల్లో పాలనలో ప్రభుత్వం ఏమేమి చేసింది అని ప్రజా వేదికగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రాన్ని అని రంగాలలో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజావేదిక పేరిట జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. వర్షాకాలం డ్రేనేజీ నీరు ఆటోనగర్ లోకి వచ్చేస్తోందని, వీధి లైట్లు సరిగా పని చేయడం లేదని, మసీదుకు స్థలం కేటాయించాలని, ఇళ్ళ రిజిస్ట్రేషన్ చేయించాలని పలువురు కోరారు. శెట్టిపల్లి భూ సమస్యను త్వరగా పరిష్కరించాలని చరణ్ కోరారు. వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సమర్థవంతంగా అమలు చేసిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. వెయ్యి రూపాయలు పెంచేందుకు గత ప్రభుత్వం ఐదేళ్ళు తీసుకుంటే ఒకేసారి మాట ఇచ్చిన ప్రకారం వెయ్యి పెంచి నాలుగు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకే దక్కుతుందని ఆయన తెలిపారు. ఆటోనగర్ ప్రాంత సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తామని మరో మూడు నెలల్లో మళ్లి ముందుకు వస్తామని ఆయన చెప్పారు. శెట్టిపల్లి భూ సమస్య సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ల దృష్టిలో ఉందని త్వరలోనే పరిష్కరిస్తమని ఆయన తెలిపారు. తిమ్మినాయుడుపాలెం స్మశానవాటిక సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని ఆటోనగర్, లక్ష్మీపురం సర్కిల్ తదితర ప్రాంతాల్లో వర్షపునీరు రోడ్లపై నిలిచిపోవడంతో మనుషులు నివాసం ఉండడానికి ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారని అన్నారు. ప్రజలందరూ చెత్తాచెదారాన్ని మురుగుకాలువల్లో వేయడం వల్ల ఎక్కడి చెత్త అక్కడ ఆగిపోయి మురుగునీరు వెళ్లేందుకు మార్గం లేక నీరు రోడ్లపైకి వస్తున్నాయని అన్నారు. ప్రజలందరూ అవగాహన వ్యవహరించి, మీ ఇండ్ల వద్దకే వస్తున్న మా సిబ్బందికి చెత్తను అందించి సహకరించాలని కోరారు. చెత్తను కాలువల్లో వేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగుకాలువల్లో సిల్ట్ తొలగిస్తున్నామని అన్నారు. తద్వారా నీరు రోడ్డుపైకి రాకుండా వెళ్లి పోతాయని అన్నారు. మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా నన్ను కలసి పరిష్కరించుకోవాలని అన్నారు. మీరందరూ సహకరిస్తే తిరుపతి నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దేందుకు సహాకారించాలని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులైన సందర్భంగా ఇచ్చిన హామీల్లో కీలకమైన వన్నీ నెరవేర్చి మిగిలినవి అమలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆటోనగర్ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్ లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ ప్రజల వద్ద నుంచి వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మెప్మా పి డి రాధమ్మ, డిఈ విజయకుమార్ రెడ్డి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.





# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న

**నియోజకవర్గ ఇన్చార్జి పిఎస్ మునిరత్నం**

కుప్పం సెప్టెంబర్ 21 మనం న్యూస్: కుప్పం మంకలదొడ్డి పంచాయతీ సంబంధించి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పిఎస్ మునిరత్నం పాల్గొన్నారు. వంద రోజులలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి ప్రజలకు తెలిపారు. గడపగడపకు తిరిగి 100 రోజుల ప్రభుత్వం గురించి అడిగి తెలుసుకున్న వంద రోజుల ప్రభుత్వం పై సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులతో మాట్లాడుతూ

100 రోజుల పాలనలో 100కు పైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం మన మంచి ప్రభుత్వంరాష్ట్ర ఖజానాను దివాళ్ళా తీయించింది జగన్మోహన్ రెడ్డి గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 11 లక్షల కోట్లు అప్పులు మిగిల్చిన కూడా ఈ ప్రభుత్వం అభివృద్ధి ముందుకు తీసుకెళుతున్న ప్రభుత్వం మంచి ప్రభుత్వంఅధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ ముందు మూడు నెలలు అధికారంలోకి వచ్చిన నెలతో కలిపి 7,000 పెన్షన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిదినాసిరకం మద్యం ప్రజలకు ఇచ్చి వేల కోట్ల రూపాయలు దోసుకొని ప్రజల ప్రాణాల తో ఆడుకున్నది జగన్మోహన్ రెడ్డికనీస అవగాహన లేకుండా ఇసుక పాలసీని పెట్టి ఇసుక నుంచి 50 వేల కోట్ల రూపాయలు జగన్మోహన్ రెడ్డి ఖజానాలో వేసుకున్నాడుమా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచిత ఇసుక నాణ్యమైన మద్యం తక్కువ ధరలకే అందించడం ప్రజలకు నాయకుల్లాగా కాకుండా సేవకుల్లాగా పని చేస్తాం కాబట్టే ఇది మంచి ప్రభుత్వంఈ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తాం రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుంది వెనక్కి వెళ్లిన కంపెనీలన్నీ తిరిగి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి పై మెరుపు దాడులు చేస్తున్న పోలీసులు

మాదకద్రవ్యాలు// అక్రమ రవాణా// అమ్మకం పై ఉక్కు పాదం.. వేగవంతమైన ఆపరేషన్‌లో ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్టు. ముద్దాయిల వద్ద నుండి సుమారు రూ.50,000/- ల విలువ గల 2.5 కేజీల గంజాయి స్వాధీనం. చిన్న చిన్న పొట్లాల రూపంలో తిరుపతి, రేణిగుంట పట్టణాలలో యువతకు గంజాయిని విక్రయిస్తున్న ముద్దాయిలు.

తిరుపతి పట్టణం, విష్ణు నివాసం ముందర పార్కింగ్ ప్రాంతంలో మాటువేసి ముద్దాయిలను పట్టుకున్న ఈస్ట్ పోలీసులు.

జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు కేసు వివరాలు వెల్లడించిన తిరుపతి ఈస్ట్ సీఐ మహేశ్వరరెడ్డి.

ముద్దాయిల వివరాలు: పూల వెంకటేష్, వయస్సు 55 సం.లు %ూ/శీ% లేట్ పి. సన్యప్ప, పద్మావతి పురం, తిరుపతి. స్వస్థలం: వడ్డిచిన్నేపల్లి, చిలమత్తూరు, అనంతపురం జిల్లా. వృత్తి:- ఆటో డ్రైవర్. 2. మేరల గోవిందరాజులు, వయస్సు 50 సం.లు, %ూ/శీ% ఎం. చిరంజీవులు, పోస్టల్ కాలనీ, తిరుపతి. వృత్తి: వ్యవసాయం.

కేసు వివరాలు: తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్.సుబ్బరాయుడు ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు తిరుపతి డిఎస్పి వెంకట నారాయణ గారి పర్యవేక్షణలో, తిరుపతి ఈస్ట్ సీఐ మహేశ్వరరెడ్డి మరియు తన సిబ్బందితో 21-09-2024 వ తేదీ ఉదయం 10-00 %ూవీ% గంటలకు తిరుపతి, విష్ణు నివాసం ముందర పార్కింగ్ ప్రాంతంలో మాటువేసి ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేశారు.

ముద్దాయిల వద్ద నుండి చిన్న చిన్న పొట్లాల రూపంలో ఉన్న 2.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు వీటిని తిరుపతి, రేణిగుంట పట్టణాలలో కాలేజీ విద్యార్థులకు, యువతకు అమ్మి, వారిని మత్తుకు బానిసలుగా చేసుకొని, వారి జీవితాలను నాశనం చేసే వారని తెలిసింది.

ఈ గంజాయి వ్యవహారంలో ప్రమేయం ఉన్న వారి గురించి కేసు దర్యాప్తు చేస్తున్నాము, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని తిరుపతి ఈస్ట్ సీఐ మహేశ్వరరెడ్డి తెలిపారు.

ఈ కేసులో విశేష ప్రతిభ కనబరిచిన తిరుపతి ఈస్ట్ సీఐ మహేశ్వర్ రెడ్డి, ఎస్ఐ బాలాజీ, కానిస్టేబుళ్లు మణికంఠ, రవికుమార్, చిరంజీవి వారిని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారు అభినందించారు.

# పచ్చదనం, పరిశుభ్రత మనందరి బాధ్యత

**కమిషనర్ ఎన్.మౌర్య**



పరిసరాల పరిశుభ్రతతో పాటు, పచ్చదనం పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం సీతమ్మ నగర్ మాస్టర్ ప్లాన్ రోడ్ లో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంఘాల మహిళలతో కలిసి కమిషనర్ మౌర్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా 15 రోజులు పాటు గాంధీ జయంతి వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే మొక్కలు నాటడం, పరిసరాలు పరిశుభ్రం చేయడం, వేస్ట్ టు వండర్ ఆర్ట్, పలు ప్రాంతాల్లో పెయింటింగ్ వేయించడం కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మొక్కలు నాటడమే కాదని వాటిని పరిరక్షించడం కూడా మన బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరువేరుగా చేసి తమ సిబ్బందికి అందించాలన్నారు. చాలామంది చెత్తను మురుగుకాలువల్లో వేసేస్తున్నారని, దీంతో మురుగు నీరు ఎక్కడికక్కడ ఆగిపోతున్నాయి అన్నారు. ప్రజలు అవగాహనతో చెత్తను తమ సిబ్బందికి అందించాలని కోరారు. పరిశుభ్రత అంటే మన ఇల్లు మాత్రమే శుభ్రం చేసుకోవడం కాదని, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం అన్నారు. ఇటీవల హెల్త్ ఆఫీసర్, తమ సిబ్బందితో కలిసి నగరంలో ప్లాస్టిక్ రైడ్స్ నిర్వహించామని, పెద్ద ఎత్తున నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. దుకాణదారులకు 30రోజులు గడువు ఇచ్చామని, ఇకపై ప్లాస్టిక్ విక్రయాలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించామని అన్నారు. ఈ ప్లాస్టిక్ నిషేధంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, ప్లాస్టిక్ తయారు చేసే వారిపై చర్యలు తీసుకుందామని అన్నారని తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వినియోగించ వద్దని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 24 వ తారీకు నుంచి పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభం




కుప్పం సెప్టెంబర్ 21 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 24వ తారీఖున గుడిపల్లి మండలంలో ఉదయం కనమనపల్లి మరియు మధ్యాహ్నం గుండ్ల సాగరం గ్రామాలలో, 25వ తారీఖున ఉదయం బెగిలపల్లి, మధ్యాహ్నం శెట్టిపల్లి గ్రామాలలో ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ప్రతి మంగళ, బుధవారాలలో వారానికి రెండు రోజులు చొప్పున, వారానికి నాలుగు గ్రామాలలో ప్రతిరోజు రెండు గ్రామాలలో ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామం చొప్పున, పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో వ్యవసాయం మరియు అనుబంధ శాఖల అధికారులు, రైతులతో కలసి పొలాలను సందర్శించి పంటలలో అనుసరించవలసిన నూతన ఆధునిక పద్ధతులు , తక్కువ పెట్టుబడి తో నాణ్యమైన అధిక దిగుబడిన పొందే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం,ప్రకృతి వ్యవసాయం, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం గురించి తెలియజేస్తూ అందులో వాడే కషాయాలు మరియు ద్రవ,ఘన జీవామృతం వాటి తయారీ పద్ధతులను, మట్టి నమూనా తీసే పద్ధతులు చేసి చూపించడం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక శాఖ, మరియు రైతులకు సంబంధించిన ఇతర శాఖల ద్వారా అమలయ్యే పథకాలు మరియు ఆ శాఖలలో ఉండేటటువంటి నూతన సాంకేతిక పద్ధతులు గురించి రైతులకు తెలియజేసి, రైతులతో చర్చ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున రైతు సోదరులందరూ ఈ కార్యక్రమాలకు హాజరయ్యి నూతన సాంకేతిక పద్ధతులు, వివిధ శాఖల ద్వారా అందజేసే పథకాల గురించి తెలుసు కొని వాటి ద్వారా లబ్ధి పొందాలని తెలియజేయడమైనది, ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు అందరూ కూడా హాజరు కావలసినదిగా మండల వ్యవసాయ అధికారి నాగరాజు కోరారు .


## దిగుబడి వచ్చే పంటలను సాగు చేయాలి.

**వరి మామిడి పంటలలో అధునాతన పద్ధతి మెలుకువలు.**

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు**



చంద్రగిరి సెప్టెంబర్ 21 మనం న్యూస్ : దిగుబడి వచ్చే పంటలు సాగు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాస్ మరియు శశిధర్ రెడ్డి రైతులు ఉద్దేశించి అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ ఉద్యాన పంటలపై శిక్షణ కార్యక్రమం మండల ఉద్యాన అధికారిణి ఎస్. శైలజ అధ్యక్షతన జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో తిరుపతి జిల్లా వనరుల కేంద్రం పర్యవేక్షణలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాస్ మరియు శశిధర్ రెడ్డి. వరి, మామిడి పంటలలో అధునాతన పద్ధతులు, మెలుకువలు, దిగుబడి వచ్చే పంటలను సాగు చేయాలని రైతులకు తెలియజేశారు. డిమాండ్ మరియు ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలు మరియు చిరుధాన్యాల సాగును అవగాహన కల్పించారు. మండల ఉద్యాన అధికారి శైలజ మామిడి పంటలో ఆచరించవలసిన సాంకేతిక పద్ధతులు కొమ్మ కత్తిరింపులు, లోతు దుక్కులు, ఎరువుల యజమాన్యం గురించి క్రిమిసంహారక మందులు వివరించారు. అదేవిధంగా డ్రిప్, స్ప్రింక్లర్ కావలసిన రైతులు తమ సమీపంలో రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్ఐపి ఎం ఐ బి ఓ తులసి, మండల వ్యవసాయ శాఖ అధికారి సి.విజయ్ కుమార్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిలో దురాక్రమ కట్టడాలను ఆపాలి

**గ్రామస్తులు ఆవేదన**

బంగారుపాలెం సెప్టెంబర్ 21 మనం న్యూస్. పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలి మండలంలోని కేజీ సత్రం సమీపమున గత వారం రోజులుగా ప్రభుత్వ భూమిలో దురాక్రమణ కట్టడాల ఆపాలని కేజీ సత్రం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండ్ల కట్టమంచి రెవెన్యూ కేజీ సత్రం గ్రామంలో 84/6 ప్రభుత్వ భూమి కలదు ఈ భూమిపై కోర్టులో వివాదం జరుగుచున్నది ఇందులో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇల్లు నిర్మాణం చేపడుతున్నాడు దీనిపై తాసిల్దార్ కు ఫిర్యాదు చేయగా తాసిల్దారు పనులు ఆపమని తెలపగా ఆ వ్యక్తి పనులను కొనసాగిస్తున్నారు దీనిపై స్పందించి ప్రభుత్వ భూమి కాపాడాల్సిన బాధ్యత మండల రెవెన్యూ అధికారులకు కలదని అధికారులు స్పందించి ప్రభుత్వ భూమి కాపాడాలన్నారు




## పక్కాగా డంపింగ్ యార్డు నిర్వహణ..

**కమిషనర్ పి.నరసింహ ప్రసాద్**

(చిత్తూరు,సెప్టెంబర్21,మనం న్యూస్) : నగరపాలక డంపింగ్ యార్డును పక్కాగా నిర్వహించాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరపాలక డంపింగ్ యార్డును కమిషనర్ తనిఖీ చేశారు. డంపింగ్ యార్డులో వర్మీ కంపోస్ట్ యూనిట్ ను పరిశీలించి ఇప్పటివరకు ఎంత వర్మీ కంపోస్ట్ తయారు చేశారు? చేపట్టిన విక్రయాలపై ఆరా తీశారు. వర్మీ కంపోస్ట్ మరింత ఎక్కువగా తయారు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. విండ్రో కంపోస్ట్ పనులు సత్వరం ప్రారంభించాలన్నారు. వివిధ రకాల చెత్త నిర్వహణ కోసం తెప్పించిన పల్వరైజర్, బెయిలింగ్ మిషన్, కోకోనట్ షడ్డర్ మంత్రాలను సత్వరం వినియోగంలోకి తేవాలన్నారు. డంపింగ్ యార్డులో తలపెట్టిన బయో మైనింగ్ పనులు వేగంగా జరిగాలా చర్యలు తీసుకోవాలన్నారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం తలపెట్టిన స్థలాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ మంగసముద్రంలో వ్యర్థాల నిల్వపై వచ్చిన ఫిర్యాదుపై పరిశీలన చేశారు. రోడ్డుపై ఉన్న వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. వార్డు స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్దేశించిన మేర సకాలంలో పూర్తి చేయాలన్నారు. కమిషనర్ వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథం, వార్డు కార్యదర్శులు ఉన్నారు.

## లడ్డు పవిత్రతను దెబ్బతీశారు

**హిందువులతో బత్తిన మధుబాబు ఆగ్రహం**




ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల శ్రీవారి ఆలయ కొండ లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసి.. ఆ లడ్డు పవిత్రతను మంట గలిపారని.. స్థానిక హిందూ జాతి యువకులు.. జెన్ స్పోర్ట్స్ కిరణ్ , కృష్ణ , హిమవంతు , కిషోర్ , లీల , నిర్మల రాయల్స్ తో కలిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియా ముందు మధుబాబు మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వ పాలన లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పూర్తిగా సర్వనాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వెంకన్నె వైకాపాకు తగిన శాస్త్రి చేస్తారని దుయ్యబట్టారు.


## బంధు జనంతో జగన్ కొండను లూటి చేశారు

**తెలుగుదేశం పార్టీ ఆగ్రహం**




మాజీ సీఎం వైయస్ జగన్.. ఆయన బంధు ఘనంతో కలిసి తిరుమల శ్రీవారి పాలకమండలి ద్వారా కొండను దోచేశారని.. తెలుగుదేశం పార్టీ నేతలు నరసింహ యాదవ్ , ఆర్ సి మునికృష్ణ తదితరులు ఆరోపించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శనివారం మీడియా తో వీరు మాట్లాడుతూ.. సాక్షాత్ శ్రీవారి ఆలయం ను అమరావతి రాజధానిలో నిర్మించాలని .. తెలుగుదేశం ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తే ..ఆ స్థలాన్ని కాస్త తగ్గించిన జగన్ కు హిందువులపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని దుయ్య బట్టారు. శ్రీవాణి నిధుల కుంభకోణం , అన్యమత ప్రచారాలు , లడ్డు నేతిలో కల్తీ అవినీతి ఇలా ఎన్నో కొండపై దారుణాలు .. వైసీపీ పాలనలో జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి అంతా ఫ్యాన్ పార్టీ నేతలే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## వరద బాధితులకోసం పిపిఎస్ మరో విడత సాయం.



DONATION TO CM RELEIF FUND, ANDHRA PRADESH FROM PALAMANER PARIRAKSHANA SAMITHI & APNGGO'S ASSOCIATION- PALAMANER- CHITTOOR (DT) FOR VIJAYAWADA FLOOD VICTIMS RESCUE OPERATIONS DT: 06-09-2024 & 21-09-2024

| S.NO | NAME OF THE PERSON | AMOUNT RS/- |
|---|---|---|
| A | 1st list 67 members on 06-09-2024 remmitted at SBI | ₹ 1,01,616 |
| | 2ND LIST | |
| 1 | PUSHPALA VENKATESWARLU | ₹ 1,516 |
| 2 | M NAGAPPA | ₹ 1,116 |
| 3 | Y VENKATRAMANA | ₹ 1,116 |
| 4 | J SEKHAR | ₹ 500 |
| 5 | G VENUGOPAL | ₹ 1,120 |
| 6 | M V MURALI | ₹ 500 |
| 7 | DAVANAMUNI | ₹ 500 |
| 8 | PANDURANGA NAIDU | ₹ 500 |
| 9 | PALAMANER PARIRAKSHANA SAMITHI | ₹ 3,132 |
| B | TOTAL = 2nd list | ₹ 10,000 |
| | TOTAL A+B Rs: | ₹ 1,11,616 |

THANKS TO EACH & EVERY ONE IN THE ABOVE TABLE WHO RESPONDED TO THE CALL OF PPS& APNGGOS AND CONRIBUTED GENEROUSLY TO THE VICITIMS OF VIJAYAWADA FLOODS

by


PALAMANER PARIRAKSHANA SAMITHI & APNGGO'S PALAMANER A/C- CHITTOOR DT(AP)

Pay-in-slip State Bank of India

పలమనేరు నియోజకవర్గం సెప్టెంబర్ 21 మనం న్యూస్: విజయవాడ వరద బాధితుల కోసం పలమనేరు పరిరక్షణ సమితి, ఏపీఎన్జీజీఓస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండవ విడతగా మరో పది వేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి జమ చేయడం జరిగింది. మొదటి విడతగా ఈ నెల 6న రూ:101616/- మొత్తాన్ని అందజేశారు. ఈ మేరకు ఇప్పటి వరకు రూ:1,11,616/- మొత్తాన్ని సి ఎం ఆర్ ఎఫ్ కు విరాళం పంపినట్లు పిపిఎస్ అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్ళై, ఏపీఎన్జీజీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, పిపిఎస్ కార్యదర్శి నరసింహులు, కోశాధికారి సన్నీరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాధితులకు అండగా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## తిరుమల లడ్డు వివాదంపై బంగారు పాలెం మండలంలో టిడిపి నాయకుల ధర్నా.




బంగారు పాల్యం సెప్టెంబర్ 21 మనం న్యూస్: చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజవర్గం,బంగారుపాలెం మండలం లో తిరుమల లడ్డు వివాదంపై మండల అధ్యక్షులు ఎంపీ జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తూ గత ప్రభుత్వం తిరుమల వెంకన్న సన్నిధిలో ఎంతో పవిత్రమైన లడ్డులో కొవ్వు పదార్థాలు వినియోగించడంపై భక్తులను ఎంతో నిరాశకు గురిచేసిందని ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు దీనిపై ఎంతోమండిపడుతున్నారని,ఈ విషయంలో ఎంతటి వారినైనా ప్రస్తుత ప్రభుత్వం వదిలిపట్టేది లేదని తొందరలో వారిని అరెస్టు చేయాలని మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు మండిపడ్డారు.తక్షణమే దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుని కల్తీ లడ్డును వినియోగించిన వారిపై చర్యలు తీసుకునే అంతవరకు ఈ ధర్నా ఆగదని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు.



## గామసభ నిర్వహణపై సమీక్ష సమావేశం

చౌడేపల్లి సెప్టెంబర్ 21 మనం న్యూస్: స్థానిక మండల పరిపాలన భవన సముదాయంలో ఈనెల 22న తలపెట్టిన గ్రామసభ నిర్వహణపై మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి యువ నేత మాదిరాజు ప్రదీప్ రాజుల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు ప్రాంగణంలో జరగబోయే సభకు సభ స్థలాన్ని పరిశీలించారు అనంతరం మండల అభివృద్ధి అధికారి కృష్ణవేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంభూపాల్ తో సమావేశం అయ్యారు గ్రామ సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



చౌడేపల్లి సెప్టెంబర్ 21 మనం న్యూస్: స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది వాసవి ఆర్యవైశ్య సేవా కమిటీ లలితా మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీహిత మల్టీ స్పెషాలిటీ ఆయుర్వేదిక్ హాస్పిటల్ అడ్వాన్స్ ఆనోరెక్టిల్ సెంటర్ మదనపల్లి వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 185 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు వీరిలో 135 మందికి జెండు కంపెనీ వారు బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలు ధన్వంతరి హాస్పిటల్స్ చౌడేపల్లి వారిచే 105 మందికి ఉచితంగా బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు వారందరికీ శ్రీహిత హాస్పిటల్ మదనపల్లి బివిఎస్ అమర్నాథ్ బెంగళూరు వారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు డాక్టర్ ఇక్కలూరి రూపేష్ వైద్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు

## భక్తుల మనోభావాలను ప్రపంచవ్యాప్తంగా దెబ్బతీసిన అటువంటి ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి.




ఈరోజు 21.09.2024 తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ గారి ఆధ్వర్యంలో తిరుపతి ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సుగుణమ్మ గారు మాట్లాడుతూ...రాష్ట్రంలో శ్రీవారి అతి పవిత్రమైనటువంటి ప్రపంచవ్యాప్తంగా ఇది ఒక ఆధ్యాత్మిక క్షేత్రంగా తిరుపతి నగరం విరాజిల్లుతూ ఉంటే అక్కడ ఆయన ప్రసాదంగా స్వీకరించే పవిత్రమైన లడ్డు ను గత ప్రభుత్వంలో కల్తీ మయం చేసి భక్తుల మనోభావాలను ప్రపంచవ్యాప్తంగా దెబ్బతీసిన అటువంటి ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన అప్పుడు పని చేసినటువంటి యాజమాన్యం కానివ్వండి వై వి సుబ్బారెడ్డి తరువాత చైర్మన్ చేసినటువంటి సాక్షాత్తు తిరుపతి శాసన సభ్యుడిగా కూడా పని చేసినటువంటి కరుణాకర్ రెడ్డి కానివ్వండి చేసినటువంటి అపవిత్ర కార్యక్రమాలు మేము ఎప్పటికప్పుడు ఉద్యమిస్తూ అహంభావ పూరిత పరిపాలన అదేవిధంగా మన హిందూ ధర్మాన్ని దెబ్బతీస్తే ఎటువంటి పరిపాలన కావించిన టువంటి ఆ ప్రభుత్వం ఏమి చేసింది అని ఈ రోజున కళ్ళకు కట్టినట్టుగా ల్యాబ్ రిపోర్ట్ తో సహా వారు అప్పుడు వాడు ఎటువంటి నెయ్యి కలుషితమైనది దానిలో 320 రూపాయలకే అని ప్రగల్భాలు పలికిన టువంటి జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పనులు చేయడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. ఈ కార్యక్రమం లో నగర పార్టీ అధ్యక్షులు చినబాబు గారు, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ గారు, ఊట్ల సురేంద్ర నాయుడు గారు,ఆర్. పి. శ్రీనివాసులు గారు, రజనీకాంత్ నాయుడు గారు, ఆముదాల తులసి గారు,విశ్వనాథం గారు, పసుపులేటి శ్రీనివాసులు గారు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 22న ఘంటసాల బయోపిక్ బెనిఫిట్ షోను తిలకించండి

**నేడు ఆదివారం దేవేంద్ర కు తరలిరండి**

**ఘంటసాల ది గ్రేట్ చిత్ర నిర్మాత , దర్శకుల పిలుపు**



చలనచిత్ర సీమలో వందల చిత్రాలకు గాత్రం అందిస్తూ.. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారిపై పాటలు పాడిన.. ఘంటసాల ది గ్రేట్ బయోపిక్ చిత్రం ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకి , బెనిఫిట్ షో కింద.. స్థానిక దేవేంద్ర థియేటర్ నందు ప్రదర్శిస్తున్నట్లు .. ఆచిత్ర నిర్మాత , దర్శకులు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అవతరణ పోరాటంలో నెల్లూరు వాసి పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షను ముందుండి .. నడిపిన నాయకుడు.. ఘంటసాల అని కొనియాడారు. అలాగే స్వతంత్ర%శీ% పోరాటంలో పాల్గొన్న ఘంటసాల బ్రిటిష్ వారు వేసిన శిక్షకు జైలు జీవితం గడిపారన్నారు. ఇంతటి మహోన్నతమైన వ్యక్తి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియాలని .. ఈ బయోపిక్ ను డిసెంబర్ 4వ తేదీ విడుదల చేయనున్నామని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో చిత్ర యూనిట్ రామారావు , కోట ఆదిశేషు , జర్నలిస్టు హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మన దేవాలయాల్ని మనమే రక్షించుకోవాలి

**బొట్టు పెట్టు గుడి మెటెక్కు**

**రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్ర%శీ%ట్ పిలుపు**

హిందువు అనే వాడు ప్రతి ఒక్కరూ బొట్టు పెట్టుకోవాలని.. అలాగే దేవాలయాల పరిరక్షణ కోసం ముందుండాలని.. రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రెంట్ జాతీయ కన్వీనర్ కే .బి .సి.పి . సాయి స్వామి పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో శనివారం మీడియా ముందు.. ఫ్రంట సభ్యులు వెంకటరమణ , ప్రసాద్ , మధు , జై చంద్ర , ఆదిశేషు , రాజేంద్రప్రసాద్ తదితరులతో కలిసి సాయి స్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆలయ వ్యవస్థ అస్తవ్యస్త%శీ% అయిందన్నారు. దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో అనుభవజ్ఞులనే ఏర్పాటు చేయాలని.. అలాగే ప్రతి ఆలయానికి వేద పాఠశాలను అనుసంధానం చేసినవెడల స్వామి వారి కెమికల్యాలకు మరియు ఆలయ అభివృద్ధికి దోహదపడేలా ఉంటుందన్నారు. తాను 4 దశాబ్దాల నుండి టిడిపి అభిమానినన్నారు. తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాలు , దర్శనాలు తదితర వాటిపై విమర్శలు రావడం బాధాకరమైన విషయం అన్నారు. భక్తుల మనోభావా లు దెబ్బ తినకుండా చూడాలని.. ప్రతిపక్ష , పాలక పక్ష పార్టీలను కోరారు.

## కుప్పం పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా క్రీడా దినోత్సవంకార్యక్రమం





కుప్పం సెప్టెంబర్ 21 మనం న్యూస్కుప్పం పబ్లిక్ స్కూల్ లో ఘనంగా క్రీడా దినోత్సవం ను శనివారం 21 వతేదినిర్వహించారు ఈ కార్యక్రమానికి బి సి ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి. సి నాగరాజు పాల్గొని క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంబించారు . ఆయన మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు ఆటలు కూడా అంతే ముఖ్యం అని శారీరకంగా దృఢంగా ఉండడానికి, ఆరోగ్యం కోసం, ఎదుగుదల కోసం ఆటలు శారీరక వ్యాయామంగా పనిచేస్తాయి అని తెలిపారు పిల్లలు చదువులో రాణించాలంటే శారీరక శ్రమ చాలా అవసరం, కనుక క్రీడల వల్ల ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరుగుతాయి అని, సమస్యను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత మెరుగుపడతాయి అని కనుక విదాయర్థులకు చదువు తో పాటు క్రీడలు కూడా ముఖ్యమనితెలిపారు . బి సి ఎన్ విద్యాసంస్థల చైర్ పర్సన్ శ్రీమతి ఎన్ శాంత నాగరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరంగా ఎదగాలంటే క్రీడలను అలవాటు చేయాలలని ఈ తరం ఎక్కువ పిల్లలు ఒబేసిటీతో బాధపడుతున్నారు కనుక అటువంటి సమస్యలను అధిగమించాలంటే ఖచ్చితంగా విద్యార్థులకు క్రీడలలో పాల్గొనే అలవాటు చేయాలిని విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు స్పోర్ట్స్ఉపయోగపడతాయి అని తెలిపారు. విద్యార్థులు క్రీడలు ఆడటం వలన జట్టుకృషి, నాయకత్వం, జవాబుదారీతనం, సహనం మరియు ఆత్మవిశ్వాసం వంటి జీవిత నైపుణ్యాలను నేర్పించడంలో వారికి సహాయపడుతుంది అని మరియు జీవిత సవాళ్లను ఎదుర్కొనేందుకు వారిని సిద్ధం చేస్తుంది అని కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా ఎన్ సునీల్ రాజ్ తెలిపారు . వివిధ ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ట్రోపి మరియు సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు .ఈ కార్యక్రమములో బి సి ఎన్ విద్యాసంస్థల సీఈఓ ఎన్ .సాగర్ రాజ్ ప్రధానోపాధ్యాయురాలు దమయంతి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారూ

## కేజీబీవీ విద్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు






కందుకూరు (మనం న్యూస్ ): గుడ్లూరు మండలం మొగుళ్ళూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. విద్యాలయం ప్రాంగణంలో వంటగది, ఇతర రూములను, పారిశుధ్యాన్ని పరిశీలించారు. క్లాసురూములకు వెళ్లి సౌకర్యాలు ఎలా ఉన్నాయో విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.విద్యాలయంలో 200 మందికి పైగా విద్యార్థినులు ఉంటున్నారని, ఈ ఏడాది కొత్తగా జూనియర్ కాలేజీ తరగతులు ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ అమృత జ్యోత్స్న, ఎమ్మెల్యేకు వివరించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాలు సూచి శుభ్రతతో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థినులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలన్నారు. అలాగే విద్యాలయం ప్రహరీ ఎత్తు పెంచి గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో పాటు బయట వైపు లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బయట జంగిల్ క్లియరెన్స్ చేయాలని సూచించారు. అవసరమైతే పంచాయతీ నుంచి నిధులు తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పలువురు నాయకులు ఉన్నారు.

## విస్తృతంగా పారిశుద్ధ కార్యక్రమం







కందుకూరు (మనం న్యూస్): పట్టణంలోని పలు కాలనీలు వార్డులలో విస్తృతంగా వార్షిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె. అనూష మాట్లాడుతూ మన చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. పట్టణంలోని నాంచారమ్మ కాలనీ, యాదవపాలెం, 14, 15 వార్డులు, రైతు బజార్ వద్ద చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు.ప్రస్తుత వాతావరణం దృష్ట్యా ప్రతి ఒక్కరు పారిశుధ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆమె అన్నారు. సీజను వ్యాధులు రాకుండా మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉంటుందని ఆమె అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఒక్కరు సహకరిస్తే మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం లేకుండా చూస్తారని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ తమ చెత్తను మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్తకుండీలలోనే వేయాలని తద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయని ఆమె అన్నారు. రైతు బజార్ ఏరియాలో ఎక్కువ శాతం చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని మాకు ఫిర్యాదులు వస్తున్నాయని అలా వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. రైతు బజార్ వద్ద ఎక్కువ మలమూత్ర విసర్జన చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కందుకూరు (మనం న్యూస్): టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు ఈరోజు కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ యస్ యస్) మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. కందుకూరు ఏరియా హాస్పిటల్ కి చెందిన బ్లడ్ సెంటర్ వారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్, మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానం అని తెలియజేశారు. రక్తం మనకి లేదా మన బంధువులకి అవసరం వచ్చినప్పుడు మాత్రమే దాని యొక్క విలువ తెలుస్తుందని, విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా రక్తదానం మీద అవగాహన పెంపొందించుకొని ఎక్కువమంది రక్త దానం ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని తెలియజేశారు. ఏరియా ఆసుపత్రి పాథాలజిస్ట్, డాక్టర్ మొహమ్మద్ షజావుద్దీన్ రక్తదానం మీద అవగాహన కల్పించారు. అనేకమందికి రక్తదానం మీద అపోహలు ఉన్నాయని, కానీ రక్తదానం చేయడం వల్ల మన శరీరానికి కొత్త రక్తం పునరుత్పత్తి అవుతుందనీ, ఉత్సాహంగా ఉంటామని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు, శ్రీ కే. నరేష్ రాజా, శ్రీమతి ఎస్.కె షహనాజ్ బేగం మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఐ. అనూష, విద్యార్థినీ విద్యార్థులని ఉత్సాహపరిచి 42 మంది రక్తం ఇచ్చే విధంగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ టెక్నీషియన్ ఎస్. రామారావు, స్టాఫ్ నర్స్ శ్రీమతి. శ్రీలత, సహాయకులు సుకుమార్ మరియు శివాజీ పాల్గొన్నారు.

## ఓగూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



కందుకూరు (మనం న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం పేరుతో కందుకూరు మండలం , ఓగూరు గ్రామంలో సచివాలయం సెక్రెటరీ ఎం నాగదుర్గతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ అభివృద్ధి , సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించడం జరిగిందని కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విలువలతో కూడిన

**విద్యను నేర్చుకోవాలి: సీఐకే వెంకటేశ్వరరావు**



కందుకూరు (మనం న్యూస్ ): విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని కందుకూరు సిఐకే వెంకటేశ్వరరావు అన్నారు. విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు కందుకూరు సిఐకే వెంకటేశ్వరరావు సమాజం పట్ల సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐకే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే దశ నుంచి విలువలతో కూడిన విద్యను అలవర్చుకోవాలని ఆయన అన్నారు. సమాజంలో మహిళలపై చిన్నారులపై జరుగుతున్న నేరాలను గూర్చి వారికి వివరించారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు నేర్చుకోవాలని,బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తద్వారా తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకొని రావాలని అన్నారు. అదేవిధంగా వాట్సాప్ లో ఫేస్బుక్లో పరిచయాలను నమ్మవద్దని నమ్మి మోసపోవద్దని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు పెద్దలు చెప్పిన విధంగా నడుచుకుని విద్యార్థులు తమ భవిష్యత్తుకి బంగారు బాట వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా ప్రిన్సిపల్ స్వాతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన ఎంపి వేమిరెడ్డి



నెల్లూరు, మనం న్యూస్, (కార్పొరేషన్): అన్ని దానాలలో విద్యా దానం గొప్పదన్న విషయాన్ని ఆచరణలో అమలు చేసి చూపారు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి . కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన కొండల రావు కుమార్తె తారక లక్ష్మి భవాని చదువు నిమిత్తం 35,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వం చాటుకున్నారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న విపిఆర్ స్కూల్ లో తారక లక్ష్మి 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు విద్యనభ్యసించింది. ప్రతిభకు ప్రోత్సాహమిచ్చే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 10 వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన తారక లక్ష్మి భవాని పై చదువుల ఖర్చు తనే భరిస్తానని మాటిచ్చిన నేపథ్యంలో ఆర్థిక సహాయం అందించారు. 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఉచిత విద్య అందించడమే కాకుండా తన కుమార్తె పై చదువులకు ఆర్థిక సహాయం అందించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి తారక లక్ష్మి తండ్రి కొండల రావు కృతజ్ఞతలు తెలియ చేశారు.

# గంజాయి విక్రయదారులు ముగ్గురు అరెస్టు

**ముగ్గురు నిందితులను రిమాండ్ కు పెట్టిన పోలీసులు**

**మాదకద్రవ్యాలు అరికట్టేందుకు నిఘా పెంచుతాం**

**కావలి డీఎస్పీ శ్రీధర్**






కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 21: కావలి పట్టణ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను కావలి రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం కావలి డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు. కావలి పట్టణం బుడంగుంట ప్రాంతంలో ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. వీరు శుక్రవారం బెంగళూరుకు పోయేందుకు సన్నద్ధమవుతున్న క్రమంలో పోలీసులు సమాచారం తెలుసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ ముగ్గురు నిందితుల వద్ద నుంచి మూడు కేజీల 965 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరు కావలి పట్టణం పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారని తెలిపారు. పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయిని తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి విక్రయించి జల్సాలకు అలవాటు పడి మాదకద్రవ్యాల వ్యాపారానికి శ్రీకారం చుట్టారన్నారు. అరెస్టు చేసిన వారిలో గోసల గోపికృష్ణ, వై మనీ, ఎస్ అన్వేష్ అనే ముగ్గురు యువకులను అరెస్టు చేసినట్లు తెలిపారు. గోపికృష్ణ, మనీ అనే ఇరువురిది బుడమగుంట కాగా, అన్వేష్ అనే యువకునిది మునుసునూరు ప్రాంతానికి చెందిన యువకుడిగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయాల్లో కావలి రూరల్ సీఐ రాజేశ్వరరావు, ఎస్ఐ తిరుమలరెడ్డి వారి సిబ్బందిని డిఎస్పి శ్రీధర్ అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మాదకద్రవ్యాల విక్రయించడం చట్టపరమైన నేరమని తెలిసి కూడా విచ్చలవిడిగా ఇలాంటి వ్యాపారాలు చేయుటకు ఇష్టపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత చెడు ప్రవర్తనలు విడాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ మాదక ద్రవ్యాల విక్రయించే వారిని గుర్తించి సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా వృద్ధి

**ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**





కావలి(దగదర్తి), మనం న్యూస్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం చెన్నూరు మేజర్ పంచాయతీలో శనివారం రెండవ రోజు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన 100 రోజుల పాలన వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందన్నారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అందజేసి ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000 చేయడం జరిగిందన్నారు. లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. మండలంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. రైతుల కష్టాలు తెలిసిన రైతు బిడ్డను అని, అందుకే డిఆర్ ఛానెల్, డిఎం ఛానెల్ ద్వారా పొలాలకు సాగు నీరు అందిస్తానన్నారు. దగదర్తి – బుచ్చి రోడ్డును త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. చెరువుల ఆక్రమణలను తొలగిస్తామని, అన్యాక్రాంతం కాకుండా చూస్తానన్నారు. దామవరం ఎయిర్ పోర్టు కట్టడం కోసం, భూసేకరణ నిమిత్తం 100 రోజుల్లోనే రూ.96 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. దగదర్తి లో త్వరలో అన్న క్యాంటిన్ రాబోతుందన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని ఈ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి, దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, జలదంకి శ్రీహరి నాయుడు, చెన్నూరు సర్పంచ్ నాయక్, పాపన మల్లికార్జున రెడ్డి, జనసేన నాయకులు వెంకట్ యాదవ్, అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ నగర నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్ రెడ్డికి

# శుభాకాంక్షలు తెలిపిన పలు వురు నాయకులు



నెల్లూరు, మనం న్యూస్ (కార్పోరేషన్): నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని 48వ డివిజన్ వైఎస్సార్ సీపీ మైనారిటీ నాయకులు సిద్దిక్ ఆధ్వర్యంలో వైసీపీ ముఖ్య నేతలు కలిసి శనివారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నగర నియోజకవర్గ ఇంచార్జ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తామని తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి 42వ డివిజన్ వై సి పి మైనార్టీ నాయకులు షాకీర్ బాబా, ఆసిఫా బేగం, వావిలేటి ప్రసన్న, శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే 43 వ డివిజన్ మైనారిటీ వైసిపి నాయకులు సమీర్ ఖాన్, జియావుల్ హక్, ఇతర వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలిపారు.

# లక్ష్మీపురంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



రాపూరు, మనం న్యూస్ :ఉమ్మడి నెల్లూరు జిల్లా రాపూరు పట్టణంలోని లక్ష్మీపురంలో ఇది మంచి ప్రభుత్వం.అనే కార్యక్రమాన్ని రాపూరు పట్టణ టిడిపి నాయకులు ఏదోటి కోటి నాయుడు.రాపూరు పట్టణ గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాపూరు పట్టణ టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుంది. కూటమి ప్రభుత్వం ఈ వంద రోజులు మెచ్చిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించడం పింఛన్లు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4 వేలు రూపాయలు ఇవ్వడం ఒక వింత అయితే మొదటి నెల ఒక్కరికి 7వేలు రూపాయలు చొప్పున ఒకేరోజు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర ప్రజలకు నిద్రలేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులను భద్రత కల్పించారు. ప్రతి నెల ఒకటో తారీకునే ఉద్యోగస్తులకు జీతాలు ఇస్తున్నారు. విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు నిద్ర హారాలు మాని ప్రజలను తండ్రి ల కాపాడుకున్నారు. మన చంద్రబాబు అన్న ఇక మీదట కూడా ప్రజల ఆకాంక్షలకు అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మన చంద్రబాబు అన్న హామీ ఇస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు పట్టణ టిడిపి నాయకులు ఏదోటి కోటి నాయుడు,సయ్యద్ సయీద్, పచ్చిగల రత్నయ్య, చిలుకూరి రవణమ్మ, చింతగుంట రాజా,మహేష్,పాపయ్య.బాలయ్య, ఎం .సుబ్బరాయుడు, మణి,దేవరాజ్, రాపూర్ గ్రామ సచివాలయం కార్యదర్శి, ఇన్చార్జి ఈఓ పి ఆర్ డి శ్రీనివాసరావు,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో టిడిపి లో చేరిన కార్పొరేటర్లు



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 32, 35, 41వ డివిజన్ల కార్పొరేటర్లు తాళ్లూరు అవినాష్, యాకసిరి వాసంతి, కువ్వాకొళ్లు విజయలక్ష్మి, 35వ డివిజన్ వైసిపి ఇంఛార్జి యాకసిరి శరత్ చంద్ర, 41వ డివిజన్ వైసిపి ఇంఛార్జి కువ్వాకొళ్లు బాబ్జి,నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ల సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. నన్ను నమ్మి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంచి మనస్సు చేసుకొని టీడీపీ లో చేరిన కార్పొరేటర్లను గౌరవంగా చూసుకునే బాధ్యత నాది అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం కలసి పనిచేద్దాం అని అందరికి ఆహ్వానం పలుకుతున్నాను రండి అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నాకు ఓటు వేయనివారు, నాకువ్యతిరేకంగా చేసినవాళ్లకు కూడా మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీరు స్వేచ్ఛగా రండి అని నా చేతిలో ఉంటే చేసేదానికి మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాడు అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.






## కావలి నియోజకవర్గం పరిస్థితులపై ఎంపి వేమిరెడ్డితో మాలేపాటి భేటీ

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 21: కావలి నియోజకవర్గంలోని పరిస్థితులపై మాజీ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మాలేపాటి సుబ్బా నాయుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి సుదీర్ఘమైన చర్చలు జరిపారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై లిఖితపూర్వకంగా వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందనీ తెలిపారు. ఇటీవల కాలంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మరియు విజయవాడలో ప్రముఖ పార్టీ నేతలను కలిసిన మాలేపాటి సుబ్బానాయుడు వారి సూచనల మేరకు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కలిసి కావలి నియోజకవర్గంలోని పలు సమస్యలపై, రాజకీయ స్థితిగతులపై వ్రాతపూర్వకంగా ఆయనకు సమర్పించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తప్పక సహాయ సహకారాలు అందిస్తానని సుబ్బానాయుడుకి హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఆయన వెంట జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మానవ రవిచంద్ర తదితరులు ఉన్నారు.

## స్థానిక సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించండి

**కమిషనర్ సూర్యతేజ**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగానికి అందిన ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం అందించాలని కమిషనర్ సూర్యతేజ విభాగం సిబ్బందిని ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని సమస్యల ఫిర్యాదుల కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ విభాగాన్ని కమిషనర్ సూర్యతేజ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెల్ప్ లైన్ ద్వారా అందుకున్న ఫిర్యాదులను నిర్దేశిత సమయంలోనే పరిష్కారం అందిస్తున్నందుకు సిబ్బందిని అభినందించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777 %ు% 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. నిర్దేశించిన ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లు, సచివాలయ భవనాల్లో ప్రదర్శించి హెల్ప్ లైన్ విభాగంపై విస్తృత ప్రచారం కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.

## అండర్ 17 లో కందుకూరు నారాయణ ఒలంపియాడ్ విద్యార్థుల ప్రతిభ




కందుకూరు (మనం న్యూస్): స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఎస్ జి ఎఫ్ ఐ వారు నిర్వహించినటువంటి జోనల్ స్థాయి ఆటల పోటీల్లో కందుకూరు నారాయణ ఒలంపియాడ్ విద్యార్థులు అండర్ 17 విభాగంలో జావిలింగ్ త్రో లో జి కీర్తన ద్వితీయ స్థానం మరియు 400 మీటర్స్ రన్నింగ్ రేస్ లో తృతీయ స్థానాన్ని సాధించి అత్యంత ప్రతిభ కనబరిచారు. మరియు అండర్ 17 బాయ్స్ విభాగంలో 400 మీటర్స్ రన్నింగ్ రేస్ లో పి అర్జున్ జయరాజ్ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా నారాయణ ఒలంపియాడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే యం సుభాని మాట్లాడుతూ ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇటువంటి ఆటలు ఆడడం వలన విద్యార్థుల్లో శారీరక దృఢత్వం మరియు మానసికంగా ఎదగగలరని అభిప్రాయ పడ్డారు. నారాయణ పాఠశాలంటే విద్యకే కాదు క్రీడలకు కూడా ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని మరోసారి నిరూపించారు . విద్యార్థులు తల్లిదండ్రులు కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా నారాయణ పాఠశాల ఏజీఎం పెద్దిరెడ్డి ఆర్ఐ విజయలక్ష్మి డీన్ రాము పాఠశాల పిఈ టి బి మధు బాబు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు .

## స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ వెల్ కంపిటేషన్ నారాయణ విద్యార్థుల ప్రతిభ




కందుకూరు (మనం న్యూస్): స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన 100 మీటర్స్ పరుగు పందెం పోటీల్లో నారాయణ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు పాల్గొని పోటా పోటీగా జరిగిన పరుగు పందెంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఒకటి వ స్థానం మరియు మూడవ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ విజయాన్ని సాధించినందుకు పాఠశాల ప్రధనోపాధ్యాయురాలు అనీష్ భాను విద్యార్దులను అభినందించారు. ఈ సందర్భంగా మేడమ్ మాట్లాడుతూ నారాయణ విద్యార్థులు కేవలం చదువులో మాత్రమేకాకుండా , ఆటలోకూడ అత్యంత ప్రతిభను కనబరిచగలరని నిరూపించారని విద్యార్దులను కొనియాడారు. ఈ సందర్భంగా తల్లి తండ్రులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. పరుగు పందెం పోటీల్లో ఒకటివ స్థానం పొందిన విద్యార్థి జి. రిషి, మూడవ స్థానం పొందిన ఎ. లోహిత్ నారాయణ పాఠశాల ఏజిఎం పెదిరెడ్డి ఆర్ ఐ విజయలక్ష్మి, డీన్ జాని, ఎఓ అశోక్ పాఠశాల పి టి.యం సాగర్ ఉపాధ్యాయనీ, ఉపాధ్యులు అభినందించారు.

## పోషకాహార కిట్లు పంపిణీ



కందుకూరు (మనం న్యూస్): గుడ్లూరులో అంగన్వాడి ఆధ్వర్యంలో శనివారం జరిగిన పౌష్టికాహార మాసోత్సవాల్లో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని అర్హులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. అనంతరం సిబ్బంది తయారుచేసిన వంటకాలను పరిశీలించి రుచి చూశారు. గర్భిణీలకు సీమంతాలు ఏర్పాటు చేయగా వారికి ఆశీర్వచనాలు అందజేశారు. అదే ప్రాంగణంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ, వైద్యాధికారి మారుతీరావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ స్వర్ణ, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.